
epaper. aksharakalam. com




# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com




సంపుటి : 19 సంచిక : 30 | 09-04-2026 గురువారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 12 వెల : రూ.1.00

# ఇరాన్‌తో యుద్ధానికి పక్షం విరామం

## 15 రోజుల సీజ్‌ఫైర్ ప్రకటించిన ట్రంప్

## హర్మూజ్‌పై సుంకాలు విధింపును సమర్థించుకున్న ఇరాన్





2

గత 40 రోజులుగా పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలకు తాత్కాలికంగా బ్రేక్ పడింది. అమెరికా-ఇరాన్ మధ్య రెండు వారాల పాటు కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. ఇరాన్‌పై దాడులను రెండు వారాల పాటు ఆపేస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. ఇరాన్ -అమెరికా, ఇజ్రాయెల్ దేశాల మధ్య యుద్ధం తాత్కాలికంగా నిలిచిపోయింది. ఇరాన్, అమెరికాల మధ్య 15 రోజుల సీజ్ ఫైర్ ఒప్పందం జరిగింది. ఈ ఒప్పందంపై ట్రంప్ తన సొంత సోషల్ మీడియా 'ది ట్రూత్'లో వరుస పోస్టులు పెడుతున్నారు. తాజాగా, 'ప్రపంచ శాంతికి ఇది గొప్ప రోజు. ఇరాన్‌తో పాటు ఇతర దేశాలు కూడా శాంతి కోరుకుంటున్నాయి.






## ఇరాన్ నుంచి సురక్షితంగా వీడండి

ఇరాన్‌లోని భారత పౌరులకు కేంద్రం మరోసారి అడ్వైజరీ జారీ చేసింది. వెంటనే ఆ దేశం నుంచి బయటపడాలని సూచించింది. ప్రస్తుత పరిణామాల దృష్ట్యా ఇరాన్‌లోని ఇండియన్ ఎంబసీ బుధవారం ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు పెట్టింది. రాయబార కార్యాలయాన్ని ముందుగా సంప్రదించకుండా.. ఏ అంతర్జాతీయ సరిహద్దు సమీపంలోకి రావొద్దని పౌరులను హెచ్చరించింది. అలాగే కొన్ని హెల్ప్‌లైన్ నంబర్లను షేర్ చేసింది.

2



## కాల్పుల విరమణతో ప్రపంచ శాంతి

ఇరాన్‌తో కాల్పుల విరమణపై అమెరికా డీల్ కుదుర్చుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ట్రంప్ తన ట్రుత్ సోషల్‌లో ప్రకటన చేశారు. ప్రపంచ శాంతికి ఇది గొప్ప దినం అన్నారు. ఇరాన్ ఇదే కోరుకుంటోందన్నారు. తాజా వార్‌లో ఇరాన్ చాలా దెబ్బతిన్నట్లు చెప్పారు.

2



## మరోమారు భారీగా పెరిగిన బంగారం ధరలు

యుద్ధానికి తాత్కాలికంగా బ్రేక పడడంతో పసిడి ప్రియులకు షాక్ ఇచ్చే విధంగా బంగారం ధరలు భారీగా పెరిగాయి. మంగళవారం 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం 1,49,840 రూపాయల దగ్గర.. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం 1,37,350 రూపాయల దగ్గర.. 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం ధర 1,12,380 దగ్గర ట్రేడ్ అయింది.

2



## 40 రోజుల యుద్ధంతో ఏం సాధించారు

ఇరాన్‌పై 40 రోజుల యుద్ధంతో అమెరికా ఏమి సాధించిందని జమ్ముకాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ప్రశ్నించారు. మధ్యప్రాచ్యంలో రెండు వారాల కాల్పుల విరమణకు అంగీకరించిన సంగతి తెలిసిందే.

# కాళేశ్వరం మోటర్లను దెబ్బతీసే కుట్రలు

## సరైన మెయింటెనెన్స్ లేకుండా చేస్తే ఎలా?

## మంత్రి ఉత్తమ్‌కు హరీష్ రావు బహిరంగ లేఖ

కాళేశ్వరానికి సంబంధించి భారీ నీటిపారుదల మోటార్లను ధ్వంసం చేసే కుట్ర సాగుతోందంటూ కాళేశ్వరం, దేవాదుల ప్రాజెక్టుల నిర్వహణలో కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు ధ్వజమెత్తారు. భారీ నీటిపారుదల మోటార్లను ఇష్టానుసారంగా ఆన్, ఆఫ్ చేయడంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు.



వార్త 2లో



2

## జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ భవితవ్యంపై ఉత్కంఠ

కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ భవితవ్యంపై ఉత్కంఠ కొనసాగుతోంది. ఈ కమిషన్ ఏర్పాటును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై తెలంగాణ హైకోర్టు బుధవారం కీలక నిర్ణయం తీసుకుంది.

# భవానీపూర్‌లో మమత నామినేషన్



2 లో..

భారీ ర్యాలీగా వచ్చి నామినేషన్ దాఖలు
నా జీవితం ఇక్కడే ప్రారంభం అయ్యిందని వెల్లడి

పశ్చిమబెంగాల్ లో అసెంబ్లీ ఎన్నికల హడావుడి నెలకొంది. ఈ క్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తన సొంత నియోజకవర్గం భవానీపుర్ నుంచి నామినేషన్ దాఖలు చేశారు. తన జీవితంలో అంతా ఇక్కడినుంచే మొదలైందని ఈ సందర్భంగా ఆమె వ్యాఖ్యానించారు. నామినేషన్ వేయడానికి ముందు ఖాళీఘాట్‌లోని నివాసం నుంచి అలీపుర్ సర్వే భవనం వరకు ఆమె రోడ్‌షో నిర్వహించారు. ఈ క్రమంలో ఆమె మద్దతుదారులు పెద్దఎత్తున పాల్గొన్నారు. అనంతరం ఆమె ఇక్కడ నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఆ తర్వాత ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. 'నేను పుట్టింది, పెరిగింది భవానీపుర్‌లోనే.

# కోర్టు తీర్పు వచ్చే వరకు ఆగలేరా

## అప్పడే వెళ్లి రైతులను వేధించాలా

## హైడ్రా తీరుపై మండిపడ్డ మందకృష్ణ మాదిగ

ఐలాపూర్‌లోని సర్వే నంబర్ -1 నుంచి 220 వరకు గల 1265 ఎకరాల భూమి భూ వివాదంలో పేద రైతులను హైడ్రా ఇబ్బంది పెట్టడం సరికాదని మందకృష్ణ మాదిగ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వివాదాస్పద భూములతో సంబంధం లేని రైతులను భయబ్రాంతులకు గురిచేయటం దారుణమని మంద కృష్ణ మాదిగ చెప్పారు. కోర్టు పరి ధిలో ఉన్న కేసుల్లో తీర్పు వచ్చేంతవ రకు హైడ్రా అధికారులు సంయమనం పాటించాలని సూచించారు.



2

# ఎక్కడ ఎన్నికలు జరిగినా తెలంగాణయే ఎటిఎం

ఢిల్లీకి గులంగిరీ చేస్తోన్న రేవంత్ ప్రభుత్వం
కొత్త పార్టీతో సామాన్యలకు అండగా నిలుస్తాం
కాంగ్రెస్ అవినీతిపై ఇక నిరంతరంగా నిలదీస్తాం
ఏప్రిల్ 25 చరిత్రను మార్చే రోజు అవుతుంది
జాగృతి అధ్యక్షురాలు కవిత సంచలన వ్యాఖ్యలు

2



# ఇరాన్‌తో యుద్ధానికి పక్షం విరామం

## ఇరాన్ నుంచి సురక్షితంగా వీడండి

### భారత ప్రజలకు కేంద్రం అడ్వయిజరీ

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

ఇరాన్‌లోని భారత పౌరులకు కేంద్రం మరోసారి అడ్వైజరీ జారీ చేసింది. వెంటనే ఆ దేశం నుంచి బయటపడాలని సూచించింది. ప్రస్తుత పరిణామాల దృష్ట్యా ఇరాన్‌లోని ఇండియన్ ఎంబసీ బుధవారం ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు పెట్టింది. రాయబార కార్యాలయాన్ని ముందుగా సంప్రదించకుండా.. ఏ అంతర్జాతీయ సరిహద్దు సమీపంలోకి రావొద్దని పౌరులను హెచ్చరించింది. అలాగే కొన్ని హెల్ప్‌లైన్ నంబర్లను షేర్ చేసింది. ఇరాన్–అమెరికా (ఎసజీని–జాం) రెండు వారాల కాల్పుల విరమణకు అంగీకరించిన నేపథ్యంలో ఈ సూచనలు జారీ కావడం గమనార్హం. నిన్న రాత్రి కూడా కేంద్ర విదేశాంగశాఖ అడ్వైజరీ జారీ చేసింది. అనవసర ప్రయాణాలు మానుకోవాలని సూచించింది. ఇళ్లల్లోనే ఉండాలని, అన్ని విద్యుత్, సైనిక స్థావరాలు, బహుళ అంతస్తుల భవనాలకు దూరంగా ఉంటూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం యుద్ధం తాత్కాలికంగా ఆగడంతో స్వదేశానికి రావాలనుకునేవారికి ఇదొక అవకాశంగా మారింది. ఇరాన్‌లో ఉన్న భారతీయులకు ఇరాన్‌లోని ఇండియన్ ఎంబసీ బుధవారం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఇరాన్‌లో ఉన్న భారతీయులు వెంటనే దేశం విడిచి వెళ్లిపోవాలని స్పష్టం చేసింది. అవసరమైతే భారత రాయబార కార్యాలయం సహాయం తీసుకోవాలని తెలిపింది. తాము సూచించిన మార్గాల్లో మాత్రమే దేశాన్ని వీడాలని ఎంబసీ ఆదేశించింది. ఎంబసీని సంప్రదించకుండా.. పర్మీషన్ తీసుకోకుండా అంతర్జాతీయ సరిహద్దుల వద్దకు వెళ్లరాదని హెచ్చరించింది. ఈ మేరకు ఎంబసీ బుధవారం ఎక్స్‌లో ఓ పోస్టు పెట్టింది.

## కాల్పుల విరమణతో ప్రపంచ శాంతి

### ఇదో గొప్ప సుదినమంటూ ట్రంప్ పోస్ట్

**వాషింగ్టన్, అక్షరకలం ప్రతినిధి**

ఇరాన్‌తో కాల్పుల విరమణపై అమెరికా డీల్ కుదుర్చుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ట్రంప్ తన ట్రుత్ సోషల్‌లో ప్రకటన చేశారు. ప్రపంచ శాంతికి ఇది గొప్ప దినం అన్నారు. ఇరాన్ ఇదే కోరుకుంటోందన్నారు. తాజా వార్‌లో ఇరాన్ చాలా దెబ్బతిన్నట్లు చెప్పారు. హోర్ముజ్ జలసంధిలో మళ్లీ చమురు నౌకల సందడి పెరుగుతుందని, దీనికి అమెరికా సహకరిస్తుందన్నారు. చాలా పాజిటివ్ యాక్షన్ ఉండబోతుందన్నారు. పెద్ద మొత్తంలో డబ్బులు సంపాదిస్తారని, ఇరాన్ మళ్లీ పునర్ నిర్మాణ పనలు మొదలుపెడుతుందన్నారు. ఇక రాబోయే రోజుల్లో పశ్చిమాసియాలో స్వర్ణ యుగం ఉండబోతుందన్నారు. తనకు నమ్మకం ఉందన్నారు. రెండు వారాల కాల్పుల విరమణ ఒప్పందాన్ని విక్టరీగా చెప్పుకున్నారు. ఇరాన్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఇండోనేషియా స్వాగతించింది. ఇరు దేశాలు సార్వభౌమత్వాన్ని గౌరవించాలని పేర్కొన్నది. దౌత్యం ద్వారా సమస్యను పరిష్కరించుకోవచ్చు అని ఇండోనేషియా విదేశాంగ శాఖ ప్రతినిధి యెన్నె మివాంగ్‌కాంగ్ తెలిపారు.

## మరోమారు భారీగా పెరిగిన బంగారం ధరలు

### దాదాపు నాలుగు వేల వరకు పెరిగిన తులం ధర

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

యుద్ధానికి తాత్కాలికంగా బ్రేక పడడంతో పసిడి ప్రియులకు షాక్ ఇచ్చే విధంగా బంగారం ధరలు భారీగా పెరిగాయి. మంగళవారం 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం 1,49,840 రూపాయల దగ్గర.. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం 1,37,350 రూపాయల దగ్గర.. 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం ధర 1,12,380 దగ్గర ట్రేడ్ అయింది. గుడ్ రిటర్న్స్ వెబ్ సైట్ ప్రకారం బుధవారం 24 క్యారెట్లపై 3,980 రూపాయలు.. 22 క్యారెట్లపై 3,650 రూపాయలు.. 18 క్యారెట్లపై 2,990 రూపాయలు పెరిగింది. హైదరాబాద్ మార్కెట్‌లో ఉదయం పది గంటల ప్రాంతంలో బంగారం ధరలు ఇలా ఉన్నాయి. 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం 1,53,820 రూపాయల దగ్గర ట్రేడ్ అవుతోంది. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం 1,41,000 రూపాయల దగ్గర.. 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం 1,15,370 రూపాయల దగ్గర ట్రేడ్ అవుతోంది. ఈ రోజు వెండి ధరలు కూడా భారీగా పెరిగాయి. కేజీ వెండిపై పది వేలు పెరిగి 2,65,000 రూపాయల దగ్గర ట్రేడ్ అవుతోంది. 100 గ్రాముల వెండిపై వెయ్యి పెరిగి 26,500 రూపాయల దగ్గర ట్రేడ్ అవుతోంది.

## 40 రోజుల యుద్ధంతో ఏం సాధించారు

### కాశ్మీర్ సిఎం ఒమర్ అబ్దుల్లా

**శ్రీనగర్, అక్షరకలం ప్రతినిధి**

ఇరాన్‌పై 40 రోజుల యుద్ధంతో అమెరికా ఏమి సాధించిందని జమ్ముకాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ప్రశ్నించారు. హోర్ముజ్ జలసంధిని పూర్తిగా తెరిచేందుకు సిద్ధంగా ఉండాలనే షరతుపై మధ్యప్రాచ్యంలో రెండు వారాల కాల్పుల విరమణకు అంగీకరించిన సంగతి తెలిసిందే. కాల్పుల విరమణలో భాగంగా వ్యూహాత్మక హోర్ముజ్ జలసంధిని తిరిగి తెరిచారన్న మీడియా నివేదికలపై బుధవారం ఆయన స్పందించారు. యుద్ధ ప్రారంభం కావడానికి ముందే ఆ మార్గం 'తెరిచి వుండటంతో పాటు స్వేచ్ఛగా అందుబాటులో' ఉందని అన్నారు. ఈ 39 రోజుల యుద్ధం అమెరికా ఏమి సాధించిందని ఎక్స్‌లో పేర్కొన్నారు. 'అన్యాయమైన యుద్ధం' అని హ్యాష్ టాగ్ పోస్ట్ చేశారు.

## కాళేశ్వరం మోటర్లను దెబ్బతీసే కుట్రలు

### సరైన మెయింటెనెన్స్ లేకుండా చేస్తే ఎలా?

### మంత్రి ఉత్తమ్‌కు హరీష్ రావు బహిరంగ లేఖ

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

కాళేశ్వరానికి సంబంధించి భారీ నీటిపారుదల మోటార్లను ధ్వంసం చేసే కుట్ర సాగుతోందంటూ కాళేశ్వరం, దేవాదుల ప్రాజెక్టుల నిర్వహణలో కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు ధ్వజమెత్తారు. భారీ నీటిపారుదల మోటార్లను ఇష్టానుసారంగా ఆన్, ఆఫ్ చేయడంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. ప్రాజెక్టుల్లోని భారీ మోటార్లను నిబంధనలకు విరుద్ధంగా పదే పదే ఆన్, ఆఫ్ చేస్తూ అశాస్త్రీయంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఇలా చేస్తే వైబ్రేషన్స్ వచ్చి పంపులు, ఇంప్లర్స్, మోటార్స్ పాడయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై నెపం నెట్టేందుకే ఉద్దేశపూర్వకంగా మోటార్లను పాడు చేస్తున్నారా అని ప్రశ్నించారు. ఇది ప్రభుత్వ పాలనాపరమైన నిర్లక్ష్యమా లేక కావాలనే చేస్తున్న కుట్రనా అని నిలదీశారు. భారీ మోటార్లు నిరంతరాయంగా నడిచేలా డిజైన్ చేసినవి, పదే పదే ఆపితే తీవ్ర నష్టం తప్పదని హరీశ్‌రావు హెచ్చరించారు. వేల కోట్ల ప్రజాధనంతో నిర్మించిన ప్రాజెక్టులను ఇలా నిర్లక్ష్యంగా వాడటం శోచనీయమని మండిపడ్డారు. చందలాపూర్ సహా ప్యాకేజీ 6, 8, 10, 11, 12 లలో మోటార్ల ఆపరేషన్ తీరు తీవ్ర అభ్యంతరకరమని తెలిపారు. తక్షణమే మోటార్లను పదే పదే ఆన్, ఆఫ్ చేసే అశాస్త్రీయ విధానాన్ని ప్రభుత్వం మానుకోవాలని సూచించారు. ఇంజనీరింగ్ నిబంధనల ప్రకారం, డిజైన్‌కు అనుగుణంగా నిరంతరాయంగా పంపులు నడిపించాలని తెలిపారు. మీ రాజకీయాల కోసం తెలంగాణ రైతుల జీవనాడి అయిన ప్రాజెక్టులతో చెలగాటం ఆడొద్దని హెచ్చరించారు.

## 15 రోజుల సీజ్‌ఫైర్ ప్రకటించిన ట్రంప్

### హర్మ్యూజ్‌పై సుంకాలు విధింపును సమర్థించుకున్న ఇరాన్

**వాషింగ్టన్, అక్షరకలం ప్రతినిధి**





గత 40 రోజులుగా పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలకు తాత్కాలికంగా బ్రేక్ పడింది. అమెరికా–ఇరాన్ మధ్య రెండు వారాల పాటు కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. ఇరాన్‌పై దాడులను రెండు వారాల పాటు ఆపేస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. ఇరాన్ –అమెరికా, ఇజ్రాయెల్ దేశాల మధ్య యుద్ధం తాత్కాలికంగా నిలిచిపోయింది. ఇరాన్, అమెరికాల మధ్య 15 రోజుల సీజ్ ఫైర్ ఒప్పందం జరిగింది. ఈ ఒప్పందంపై ట్రంప్ తన సొంత సోషల్ మీడియా 'ది ట్రూత్'లో వరుస పోస్టులు పెడుతున్నారు. తాజాగా, 'ప్రపంచ శాంతికి ఇది గొప్ప రోజు. ఇరాన్‌తో పాటు ఇతర దేశాలు కూడా శాంతి కోరుకుంటున్నాయి. హోర్ముజ్ జలసంధిలో ట్రాఫిక్ క్లియరెన్స్‌కు సహకరిస్తాం' అని రాసుకొచ్చారు. అమెరికా సీజ్ ఫైర్ నిర్ణయానికి ఇజ్రాయెల్ కూడా మద్దతు తెలిపింది. లెబెనాన్ విషయంలో మాత్రం వెనక్కు తగ్గేది లేదని స్పష్టం చేసింది. ఇరాన్, అమెరికా దేశాల మధ్య సీజ్ ఫైర్ ఒప్పందం జరిగినా కూడా హోర్ముజ్ విషయంలో ఇరాన్ మాత్రం వెనక్కు తగ్గటం లేదు. ఇప్పటికీ ఇరాన్ నియంత్రణలోనే హోర్ముజ్ జలసంధి ఉంది. హోర్ముజ్‌లో షిప్పుల నుంచి ఇరాన్ భారీ మొత్తంలో టోల్ వసూలు చేస్తోంది. టోల్ ఫీజు ఆదాయాన్ని పునర్నిర్మాణానికి ఖర్చు చేస్తామని అంటోంది. పాకిస్థాన్ ప్రధాని సూచనల మేరకే గడువును పొడిగించినట్టు ట్రంప్ తెలిపారు. అయితే కాల్పుల విరమణ ఒప్పందానికి ఇరాన్ అంగీకరించడం వెనుక చైనా కీలక పాత్ర పోషించిందని వార్తలు వస్తున్నాయి. 'కాల్పుల విరమణపై చర్చలు జరపడానికి టెహ్రాన్‌ను ఒప్పించడంలో చైనా ప్రమేయం ఉందా' అని విలేకరులు ప్రశ్నించినపుడు 'అవుననే అనుకుంటున్నా. నేను కూడా విన్నాను' అని ట్రంప్ పేర్కొన్నారు. ఈ ఏడాది మే నెలలో చైనా పర్యటనకు ట్రంప్ వెళ్లబోతున్నారు. ఆ సమయం లోపునే ఈ యుద్ధం ముగిసిపోవాలని చైనా భావిస్తున్నట్టు సమాచారం. ఈ నేపథ్యంలో పాకిస్థాన్, టర్కీ, ఈజిప్టు వంటి మధ్యవర్తుల ద్వారా ఇరాన్‌ను శాంతి మార్గం వైపు నడిపించడంలో చైనా నిశబ్దంగా పని చేసిందని వార్తలు వస్తున్నాయి. ఇరాన్ యుద్ధంలో బీజింగ్ పాత్రపై చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ఇప్పటివరకు ఎలాంటి ప్రకటనా జారీ చేయలేదు. నిజానికి ఈ యుద్ధం ఆగడం చైనాకు కూడా చాలా కీలకం. ఎందుకంటే చైనాకు ఇరాన్ ప్రధాన ఆయిల్ సరఫరాదారు. హోర్ముజ్ జలసంధి మూసి వేసి ఉండడం చైనా ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఈ నేపథ్యంలోనే శాంతి చర్చల విషయమై చైనా అధికారులు నేరుగా ఇరాన్ నాయకులతోనే సంప్రదింపులు జరిపినట్టు సమాచారం. ఏదేమైనా, భవిష్యత్తులో ప్రపంచ రాజకీయాల్లో చైనా ప్రభావం మరింత పెరుగుతుందనేందుకు ఈ పరిణామం కీలక సంకేతం.

## జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ భవితవ్యంపై ఉత్కంఠ

### విచారణ జరిపిన హైకోర్టు ధర్మాసనం

### తీర్పును 22కు వాయిదా వేసిన హైకోర్టు

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ భవితవ్యంపై ఉత్కంఠ కొనసాగుతోంది. ఈ కమిషన్ ఏర్పాటును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై తెలంగాణ హైకోర్టు బుధవారం కీలక నిర్ణయం తీసుకుంది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై హైకోర్టు తీర్పును ఈ నెల 22కు వాయిదా వేసింది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణం, నిర్వహణల్లో అవకతవకలపై విచారణ నిమిత్తం ఏర్పాటు చేసిన జస్టిస్ ఘోష్ కమిషన్‌పై దాఖలైన పిటిషన్‌లపై ఇప్పటికే కోర్టు వాదనలు విన్నది. బుధవారం తీర్పు వెలువరించాల్సి ఉండగా.. తీర్పును వాయిదా వేసింది. జస్టిస్ పి.సి.ఘోష్ కమిషన్‌ను నియమిస్తూ ప్రభుత్వం 2024 మార్చి 14న జీవో 6ను జారీ చేసింది. దీన్ని సవాలు చేస్తూ భారాస అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి టి.హరీశ్‌రావు, ఐఏఎస్ అధికారి స్మితా సభర్వాల్, ఐఏఎస్ మాజీ అధికారి ఎస్.కె.జోషిలు వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్, జస్టిస్ జి.ఎం.మొహియుద్దీన్‌లతో కూడిన ధర్మాసనం సుదీర్ఘ విచారణ చేపట్టింది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణం, నిర్వహణలో జరిగిన అవకతవకలపై విచారణకు తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ చెల్లుబాటుపై హైకోర్టులో వాదనలు ముగిశాయి. అయితే, ఈ వ్యవహారంపై తీర్పును ధర్మాసనం ఈ నెల 22వ తేదీకి వాయిదా వేసింది. కాళేశ్వరం అవకతవకలపై విచారణ కోసం 2024 మార్చి 14వ తేదీన ప్రభుత్వం జీవో నంబర్ 6ను జారీ చేస్తూ జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను నియమించింది. ఈ జీవోను సవాల్ చేస్తూ రాష్ట్రంలోని పలువురు కీలక నేతలు, అధికారులు హైకోర్టును ఆశ్రయించారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ చేపట్టిన విచారణ ప్రక్రియలో నిబంధనల ఉల్లంఘనలు జరిగాయని పిటిషనర్లు పేర్కొన్నారు. తమపై అభియోగాలు మోపే ముందు, తమ వాదనలను కమిషన్ పరిగణనలోకి తీసుకోలేదని ఆరోపించారు. సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధంగా విచారణ సాగుతోందని వారు కోర్టుకు విన్నవించారు. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా, కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన లోపాలను వెలికితీసేందుకే జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను ఏర్పాటు చేసినట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. కమిషన్ తన నివేదికను అందుబాటులో ఉన్న రికార్డుల ఆధారంగానే సిద్ధం చేసిందని కోర్టుకు తెలిపింది. విచారణలో భాగంగా పిటిషనర్లందరికీ నోటీ సులు ఇచ్చి, నిబంధనల ప్రకారమే ముందుకు వెళ్తున్నామని, కాబట్టి ఈ పిటిషన్లను కొట్టివే యాలని ప్రభుత్వం కోరింది. చీఫ్ జస్టిస్ నేతృత్వంలోని బెంచ్ ఇరుపక్షాల వాదనలను సుదీర్ఘంగా విన్న తర్వాత, నేడు వెలువరించాల్సిన తీర్పును ఈ నెల 22వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది.

## భవానీపూర్‌లో మమత నామినేషన్

### భారీ ర్యాలీగా వచ్చి నామినేషన్ దాఖలు

### నా జీవితం ఇక్కడే ప్రారంభం అయ్యిందని వెల్లడి

**కోల్‌కతా, అక్షరకలం ప్రతినిధి**

పశ్చిమబెంగాల్ లో అసెంబ్లీ ఎన్నికల హడావుడి నెలకొంది. ఈ క్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తన సొంత నియోజకవర్గం భవానీపూర్ నుంచి నామినేషన్ దాఖలు చేశారు. తన జీవితంలో అంతా ఇక్కడినుంచే మొదలైందని ఈ సందర్భంగా ఆమె వ్యాఖ్యానించారు. నామినేషన్ వేయడానికి ముందు ఖాళీఘాట్‌లోని నివాసం నుంచి అలీపుర్ సర్వే భవనం వరకు ఆమె రోడ్‌షో నిర్వహించారు. ఈ క్రమంలో ఆమె మద్దతుదారులు పెద్దఎత్తున పాల్గొన్నారు. అనంతరం ఆమె ఇక్కడ నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఆ తర్వాత ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. 'నేను పుట్టింది, పెరిగింది భవానీపుర్‌లోనే. నా జీవితంలో అంతా ఇక్కడినుంచే మొదలైంది' అని వ్యాఖ్యానించారు. మొత్తం 294 స్థానాల్లోనూ టీఎంసీ అభ్యర్థులను గెలిపించాలని ఈ సందర్భంగా ఆమె ప్రజలను కోరారు. ఓటరు జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ (సర్)లో భాగంగా.. పలువురి పేర్లను ఓటరు జాబితా నుంచి తొలగించడంపై మమత ఆందోళన వ్యక్తంచేశారు. 'ఓటర్ల జాబితా నుంచి అనేకమంది పేర్లను తొలగించడం నాకు చాలా బాధ కలిగిస్తోంది. ఓటరు తుది జాబితా ఇంకా ఎందుకు విడుదల చేయలేదో నాకు అర్థంకావడం లేదు. దీనికి వ్యతిరేకంగా మేం మళ్లీ కోర్టును ఆశ్రయిస్తాం' అని అన్నారు. భవానీపుర్ నుంచి మమత మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. దీదీకి కంచుకోటగా ఉన్న ఈ నియోజకవర్గం నుంచి భాజపా తన అభ్యర్థిగా సువేందు అధికారిని బరిలోకి దింపింది. ఇక, బెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికలు ఏప్రిల్ 23, 29న రెండు విడతలుగా జరగనున్నాయి. మే 4న ఓట్ల లెక్కింపు ఉండనుంది.

## కోర్టు తీర్పు వచ్చే వరకు ఆగలేరా

### అప్పుడే వెళ్లి రైతులను వేధించాలా

### హైడ్రా తీరుపై మండిపడ్డ మందకృష్ణ మాదిగ

**సంగారెడ్డి, అక్షరకలం ప్రతినిధి**

ఐలాపూర్‌లోని సర్వే నంబర్ –1 నుంచి 220 వరకు గల 1265 ఎకరాల భూమి భూ వివాదంలో పేద రైతులను హైడ్రా ఇబ్బంది పెట్టడం సరికాదని మందకృష్ణ మాదిగ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వివాదాస్పద భూములతో సంబంధం లేని రైతులను భయభ్రాంతులకు గురిచేయటం దారుణమని మంద కృష్ణ మాదిగ చెప్పారు. కోర్టు పరిధిలో ఉన్న కేసుల్లో తీర్పు వచ్చేంతవరకు హైడ్రా అధికారులు సంయమనం పాటించాలని సూచించారు. ఈ మేరకు హైడ్రాపై ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ షాకింగ్ కామెంట్స్ చేశారు. బుధవారం అమీన్ పూర్ మండలం ఐలాపూర్ గ్రామంలోని వివాదంలో ఉన్న భూముల రైతులను మంద కృష్ణ మాదిగ, హైకోర్టు అడ్వకేట్ ముఖీం పరామర్శించారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ మాట్లాడారు. కోర్టు పరిధిలో లేని భూములకు సంబంధించిన రైతుల జోలికి హైడ్రా, రెవెన్యూ అధికారులు రావొద్దని కోరారు. రైతులకు ఉన్న లీగల్ హక్కులకు భంగం వాటిల్లితే సహించబోమని హెచ్చరించారు. ఏదైనా కోర్టు పరిధిలో పెండింగ్‌లో ఉన్న కేసు విషయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా దృష్టి పెడితే ఏ సమస్య ఉండదని తెలిపారు. హైడ్రా తన పరిధిలో పనిచేస్తుందా, అతిక్రమిస్తుందా అనే అంశంపై ఒకసారి ముఖ్యమంత్రి పరిశీలించాలని అన్నారు. హైడ్రా పరిధిలో ఉన్న భూ వివాదాలు పరిష్కారానికి ప్రత్యేక కోర్టు అవసరం ఉందని చెప్పుకొచ్చారు. హైడ్రా అనవసర జోక్యంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రమేయం ఉందనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని మంద కృష్ణ మాదిగ పేర్కొన్నారు.

## ఎక్కడ ఎన్నికలు జరిగినా తెలంగాణయే ఏటిఎం

### ఢిల్లీకి గులంగిరీ చేస్తోన్న రేవంత్ ప్రభుత్వం

### కొత్త పార్టీతో సామాన్యలకు అండగా నిలుస్తాం

### కాంగ్రెస్ అవినీతిపై ఇక నిరంతరంగా నిలదీస్తాం

### ఏప్రిల్ 25 చరిత్రను మార్చే రోజు అవుతుంది

### జాగృతి అధ్యక్షురాలు కవిత సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్,**

దేశంలో ఎక్కడ ఎన్నికలు వచ్చినా సరే కాంగ్రెస్‌కు తెలంగాణ ఏటీఎంగా మారిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్రంగా విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఢిల్లీకి ఘోరమైన గులాంగిరి చేస్తోందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఫోన్ చేస్తే ఫోన్‌లో మాట్లాడేటప్పుడు కూడా రేవంత్‌రెడ్డి నిలబడే మాట్లాడుతున్నారని.. లేదంటే తన కుర్చీకి ఎక్కడ ఎసరు వస్తుందోనని భయపడుతున్నారని సెటైర్లు గుప్పించారు. బుధవారం తెలంగాణ జాగృతిలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు గొంగళ్ల రంజిత్ కుమార్, ఆయన అనుచరులు చేరారు. కండువా కప్పి జాగృతిలోకి కవిత ఆహ్వానించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడారు. రాసి పెట్టుకోండి.. తెలంగాణ భవిష్యత్, చరిత్రను మార్చే రోజు ఏప్రిల్ 25 అవుతోందని కవిత ఉద్ఘాటించారు. కొత్త నెత్తురు, కొత్త రాజకీయాలను ఈ గడ్డకు పరిచయం చేస్తానని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నిస్తాం, పోరాడుతాం, పరిష్కరిస్తామని చెప్పుకొచ్చారు. పప్పన్నం తింటాం, ప్రజల మధ్యలో ఉంటామని.. వారితోనే కలిసి పనిచేస్తామని మాటిచ్చారు. సామాన్యులతో, సామాన్యుల కోసం, సామాన్యులే ఉండేలా రాజకీయం తెస్తామని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో అధికార పక్షం కాంగ్రెస్, ప్రతిపక్షం బీఆర్ఎస్ ప్రజల సమస్యలను ఎందుకు పట్టించుకోవటం లేదని ప్రశ్నించారు. ప్రజల సమస్యల గురించి ప్రశ్నించేదెవరు అంటే ప్రతినోట జాగృతియే అనే మాట వస్తోందని చెప్పారు. ప్రజల సమస్యల గురించి కాంగ్రెస్ హై కమాండ్‌ని పైసలు అడిగితే నో రాహుల్ జీ అని రేవంత్‌రెడ్డికి సమాధానం చెబుతున్నారని అన్నారు. కానీ కేరళ ఎన్నికల కోసం ఎంత ఖర్చయినా పెడుతున్నారని విమర్శించారు. అప్పర్ తుంగభద్రకు కేంద్ర ప్రభుత్వం జాతీయ హోదా ఇస్తే రేవంత్‌రెడ్డి ఎందుకు సైలెంట్‌గా ఉన్నారని ప్రశ్నించారు. జాతీయ హోదా కారణంగా తుంగభద్రకు నీళ్లు రాక నష్టపోయేది ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాయేనని.. కానీ ఈ విషయంలో రేవంత్‌రెడ్డి ఎందుకు మోదీ ప్రభుత్వాన్ని ప్రశ్నించడం లేదని నిలదీశారు. అటు కాంగ్రెస్‌ను, ఇటు బీజేపీని మెయింటెయిన్ చేస్తూ ప్రజలను మాత్రం మోసం చేస్తున్నారని ఆగ్రహించారు. తెలంగాణ జాగృతి తరఫున వచ్చే పార్టీ.. ప్రజల సమస్యలపై పోరాటం చేస్తుందని భరోసా కల్పించారు. అంతర్జాతీయ స్థాయిలో నిపుణులతో సమావేశమై ప్రజల కోసం అద్భుతమైన అజెండా రూపొందిస్తున్నానని చెప్పుకొచ్చారు. కొత్త తరహా రాజకీయాలు, ప్రజల కోసం మంచి చేసే రాజకీయాలు ఎలా ఉంటాయో చూపిస్తామని కవిత పేర్కొన్నారు.

# బాధితుల వద్దకే వెళ్లి ఎఫ్ ఐ ఆర్ నమోదు

## రామన్నపేట పోలీసుల ఆదర్శం







అక్షర కలం : నకిరేకల్ నియోజకవర్గం

ప్రజలకు న్యాయం చేకూర్చడంలో యాదాద్రి భువనగిరి జిల్లా పోలీసులు సరికొత్త ఒరవడిని శ్రీకారం చుట్టారు. పోలీస్ స్టేషన్‌కు రాలేని స్థితిలో ఉన్న బాధితుల వద్దకే స్వయంగా వెళ్లి ఫిర్యాదులు స్వీకరించి, అక్కడికక్కడే ఆన్-సైట్ ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేశారు. వివరాల్లోకి వెళితే దుబ్బాక గ్రామానికి చెందిన మెడబోయిన పరుశురాములు అదృశ్యం కావడంతో అతని తల్లి ఫిర్యాదు చేసేందుకు స్టేషన్‌కు రాలేని పరిస్థితిలో ఉన్నారు. ఎస్.ఐ. నాగరాజు ఆదేశాల మేరకు సిబ్బంది ఆమె ఇంటికి వెళ్లి ఫిర్యాదు స్వీకరించి కేసు నమోదు చేశారు. అగ్రూరుకు చెందిన వాకిటి నర్సింహ రెడ్డి రోడ్డు ప్రమాదంలో గాయపడి సికింద్రాబాద్‌లోని యశోద హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. ఆయన స్టేషన్‌కు వచ్చే స్థితిలో లేకపోవడంతో, హెడ్ కానిస్టేబుల్ బృందం హాస్పిటల్‌కే వెళ్లి బాధితుడి స్టేట్‌మెంట్ రికార్డ్ చేసి కేసు నమోదు చేశారు. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు పోలీస్ స్టేషన్‌కు రాలేకున్నా ఆందోళన చెందాల్సిన పనిలేదు. బాధితులకు న్యాయం త్వరగా అందాలనే ఉద్దేశంతోనే ఈ ఆన్-సైట్ ఎఫ్.ఐ.ఆర్ విధానాన్ని అమలు చేస్తున్నామని రామన్నపేట ఎస్సై డి. నాగరాజు తెలిపారు. పోలీసులు కేవలం చట్టాన్ని అమలు చేయడమే కాకుండా, సేవా దృక్పథంతో ప్రజల వద్దకే రావడం అభినందనీయమని తెలిపారు.

# చిన్నారి కలలకు "కలెక్టర్" భరోసా



ప్రమాదంలో కాలు కోల్పోయిన




## స్వాతికకు కృత్రిమ కాలు
## తండ్రికి ఉపాధి హామీ

ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం

మానవతా దృక్పథంతో స్పందించి ఓ చిన్నారి భవిష్యత్తుకు భరోసాగా నిలిచారు మన జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్. బుధవారం కనగల్ మండలం జి. చెన్నారం గ్రామానికి చెందిన చంద్రమౌళి కుమార్తె స్వాతిక (10) గతంలో జరిగిన ప్రమాదంలో ఒక కాలును కోల్పోయింది. తన కుమార్తెకు కృత్రిమ కాలు అమార్చాల్సిందిగా, తాను ఉపాధి పొందేందుకు మూడు చక్రాల బండి అందించాలని చంద్రమౌళి జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. కలెక్టర్ వెంటనే స్పందించిచిన్నారి స్వాతికకు కృత్రిమ కాలు ఏర్పాటుకు సాయం చేసేందుకు అంగీకరించడంతో పాటు, ఆమె తండ్రికి జీవనోపాధి కోసం మూడు చక్రాల బండిని మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నిరుపేదలు నిస్సహాయులకు ప్రభుత్వం అండగా ఉంటుందని, ప్రత్యేకంగా దివ్యాంగుల కు సహాయపడేందుకు ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. చిన్నారి స్వాతికకు అవసరమైన వైద్య సహాయం అందించి ఆమె సాధారణ జీవనానికి తిరిగి చేరుకునేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం



అక్షర కలం బీబీనగర్

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు రాళ్లబండి నర్సింగ్, సోదరి దివ్య - లక్ష్మణ్ గౌడ్ ల వివాహ మహోత్సవానికి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వివాహ వేడుకలకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి ప్రణీత పింగల్ రెడ్డి దంపతులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొట్టోల్ల శ్యామ్ గౌడ్, మండల పార్టీ అద్యక్షులు సురకంటి సత్తి రెడ్డి , బీబీనగర్ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ , మాజీ ఎంపిటీసీ గోలి నరేందర్ రెడ్డి , పీ ఏ సీ ఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్ , ఉపసర్పంచ్ గోలి నరసింహ రెడ్డి , వార్డు సభ్యులు నెల్లుట్ల శ్రీశైలం , పంజాల సదానంద్ గౌడ్ , తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కార్యక్రమాల్లో వేగం పెంచాలి

అధికారులకు జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ ఆదేశం

ఏప్రిల్ 26 నుంచి మే 10 వరకు పకడ్బందీగా ఎన్యుమరేషన్

కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలగకూడదు

మౌలిక సదుపాయాలు తప్పనిసరి

సాదా బైనామా దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

తప్పులు లేకుండా ఓటర్ల జాబితా సవరణ పూర్తి చేయాలి

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం





వివిధ ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడంలో అధికారులు బాధ్యతతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఆర్‌డీవోలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఏప్రిల్ 26 నుంచి మే 10 వరకు ఎన్యుమరేషన్ ప్రక్రియను తప్పులు లేకుండా నిర్వహించాలని సూచించారు. ముందుగా సూపర్వైజర్లు, ఎన్యుమరేటర్లను నియమించి, ల్యాండ్‌మార్క్‌లు గుర్తించి మ్యాప్ ఆధారంగా నిర్వహించాలని తెలిపారు. మున్సిపల్ ప్రాంతాల్లో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుని, వార్డుల వారీగా సెన్సస్ ఖచ్చితంగా నిర్వహించాలని, స్లమ్ ప్రాంతాలను వేరు చేసి మ్యాపింగ్ చేయాలని సూచించారు. ఏవైనా సందేహాలు ఉంటే సిపిఓను సంప్రదించాలని ఆదేశించారు. ధాన్యం సేకరణ కేంద్రాలకు సంబంధించి, ఇప్పటివరకు 166 కేంద్రాలు ప్రారంభించామని, తక్కిన కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని సూచించారు. గన్ని బ్యాగులు, తాగునీరు, నీడ వంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తూ రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఆలస్యం లేకుండా వెంటనే మిల్లులకు పంపించాలని, వర్షం పడినా ధాన్యం తడవకుండా తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రస్తుతం ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు చేరుతున్న నేపథ్యంలో రైతుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, పర్యవేక్షణ పెంచాలని చెప్పారు. ఇప్పటివరకు 1,40,000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు వెల్లడించారు. సాదా బైనామా పై వచ్చిన దరఖాస్తులను తొందరగా పరిష్కరించాలన్నారు .జిల్లాలోఇప్పటి వరకు 28,300 దరఖాస్తులు రావడం జరిగింది. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలిగించకుండా సాదా బై నామాల పై ఏకాగ్రత పెట్టి జీవో నెంబర్ 76, 77 ఆధారం చేసుకుని తప్పులు లేకుండా చేయాలన్నారు. సమగ్ర ఓటర్ జాబితా సవరణ కార్యక్రమాన్ని త్వరగా పూర్తి చేయాలని, బిఎల్ఓ లతో తప్పులు లేకుండా పని చేయించాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో రెవిన్యూ అదనపు కలెక్టర జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, సిపిఓ శ్రీనివాస్, తదితరులు ఉన్నారు

# ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశంలో పాల్గొని, నూతన వస్త్రాలు అందించిన గ్రామ సర్పంచ్



అక్షర కలం బీబీనగర్

బీబీనగర్ మండలం మాదారం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులు సందెల శారదా శివయ్య దంపతులు బుధవారం నూతన గృహ ప్రవేశం చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మందడి వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదేశానుసారం ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులైన సందెల శారదా శివయ్య దంపతులకు నూతన వస్త్రాలు అందించారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పంజాల సంతోష్ కుమార్ గౌడ్, కార్యదర్శి పోలే పాక గణేష్ నాయకులు మందడి నరసింహారెడ్డి, పంజాల సత్యనారాయణ గౌడ్, సందెల స్వామి పాల్గొన్నారు.

# చలచల్లని నీరు... తీర్చేను దాహార్తి హోరు

## కలెక్టరేట్ ప్రాంగణంలో చలివేంద్రాన్ని ప్రారంభించిన కలెక్టర్ చంద్రశేఖర్

ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం

ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని కలెక్టరేట్ ఉద్యోగస్తులు ఆధ్వర్యంలో కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ప్రారంభించారు. బుధ వారం కలెక్టరేట్ ప్రాంగణంలోఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. రోజురోజుకూ పెరుగుతున్న ఉష్ణోగ్రతల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, కలెక్టరేట్‌కు వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. వేసవి కాలంలో ప్రజల ఆరోగ్య పరిరక్షణ ఎంతో ముఖ్యమని, అందుకే తాగునీటి సౌకర్యాలు సమృద్ధిగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. కలెక్టరేట్‌కు వచ్చే ప్రతి ఒక్కరికీ చల్లని తాగునీరు అందేలా ప్రత్యేకంగా ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై అశోక్ రెడ్డి. ఏవో మోతిలాల్ సూపర్డెంట్ కృష్ణమూర్తి ఉద్యోగస్తులు పాల్గొన్నారు.



# నాగుల్ మీరా త్వరగా కొలుకోవాలి

కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న నాగుల్ మీరా త్వరగా కొలుకోవాలని ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తంరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కెటి అన్నారం గ్రామంలో గత కొంత కాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న నాగులమీరాను ఆయన పరామర్శించారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోతి గోపాల్ రెడ్డి, సర్పంచ్ కురెళ్ళి శరభచారి, గ్రామ శాఖ అధ్యక్షుడు కోడిదల ప్రతాప్ రెడ్డి, మాజీ సర్పంచ్ బైరెడ్డి భీమిరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ కొండపల్లి దిలీప్ రెడ్డి, శ్రీ దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఏలిమినేటి అభినయ్ నాయుడు, సీనియర్ నాయకులు వల్లమల్ల నారాయణ, కోడిదెల వెంకట్ రెడ్డి, కొమ్ము చంద్రశేఖర్, వార్డు సభ్యులు ముస్కు ప్రశాంత్, కోడిదల శ్రీనివాస్ రెడ్డి, పెద్దామామ శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.



అక్షర కలం
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# రాజకీయం కోసం అభివృద్ధికి మోకాలడ్డరాదు !

రాజకీయాలు వేరు..అభివృద్ధి వేరు. ఈ రెంటిని కలగలిపి చూస్తే..అభివృద్ధి వెనక్కి పోతుంది. తెలంగాణలో మూసీ ప్రక్షాళన విషయంలో ఇదే జరుగుతోంది. ఎపిలో అమరావతి విషయంలనూ ఇదే కనిపిస్తోంది. తెలంగాణలో మూసీ ప్రక్షాళన చేస్తామని సిఎం రేవంత్ రెడ్డి పట్టుదలతో ఉన్నారు. ఇప్పుడు చూపిన నమూనా ప్రకారం ముందుకు వెళితే మంచిదే. అదేవిధంగా నిర్వాసితులకు ఉత్తమ ప్యాకేజీ, వారు ఆనందపడిపోయేలా ఉండాలి. ఇల్లుకు ఇల్లు, జాగాకు జగా అందాలి. మూసీని ప్రక్షాళన చేయడంలో ఎవ్వరికీ అభ్యంతరం ఉండదు. అలాగే మురుగనీటిని ఎలా, ఎక్కడికి తరలిస్తారన్నది కూడా పెద్ద సమస్య. హైదరాబాద్ మురుగునీటిని ఇంతకాలం మూసీలో పారబోస్తున్నారు. దానికి ప్రత్యామ్నాయం చూపాలి. ఇకపోతేమూసీ ప్రక్షాళనను వ్యతిరేకిస్తున్న బిఆర్ఎస్, బిజెపిలు ప్రత్యామ్నాయాలు చూపడం లేదు. ఇలా చేద్దామని సలహాలు ఇవ్వడం లేదు. ఎందుకంటే ఇది రాజకీయం. రాజకీయాన్ని అభివృద్ధితో ముడిపెట్టడం వల్లనే మూసీ ప్రక్షాళనను ఈ రెండు పార్టీలు వ్యతిరేకిస్తున్నాయి. పదేళ్లు పాలించిన బిఆర్ఎస్ తెలంగాణ అడుక్తికునేలా చేసింది. ఇలాంటి రాజకీయాల వల్లనే తెలంగాణ మరింత వెనకబాటుకు గురవుతుంది. ఇకపోతే అమరావతి విషయంలో జగన్, ఆయన అనుచరగణం చేస్తున్న విమర్శలు, రాజకీయాలు చూస్తుంటే..ఇలాంటి నాయకులు ఉన్నందుకు సిగ్గుపడాలి. అమరావతి రాజధాని నిర్మాణం అవసరం. కానీ అసలు రాజధానే అవసరం లేదంటున్న వారు రాజకీయాల్లో ఉండడానికి లేదు. 2019 ఎన్నికల్లో 151 సీట్ల భారీ మెజారిటీని జగన్ మోహన్ రెడ్డికి కట్టబెడితే చేసిందేమిటి. ఆనాడు మావిగన్ ఆలోచన ఎందుకు రాలేదు. ఆనాడు మదు రాజధానులంటూ ఎందుకు ఊరేగారు. రాజధాని అవసరం లేదన్న వారు ఐదేళ్లు కాలయాపన చేశారు. అప్పటి నుంచి జగన్ రాజకీయ నిజస్వరూపం వెల్లడవుతూ వచ్చింది. ప్రజలకు ఆయన ఏమిటో బోధ పడింది. కక్షలు, కార్పణ్యాలు, అసూయా ద్వేషాలతో ఐదేళ్లపాటు సాగించిన పాలనతో ప్రజలకు చైతన్యం వచ్చి ఉండాలి. ఎందుకంటే ఇలాంటి నేతను మోసినందుకు సిగ్గుపడాలి. రాజకీయాల్లో వైఫల్యాలను గుణపాఠాలుగా మలచుకొని ముందుకు సాగాలి. కానీ ఇక్కడ బిఆర్ఎస్, అక్కడ జగన్ పార్టీకి ఇవేవీ కానరావడం లేదు. ఇప్పటికీ ఈ రెండు పార్టీల నేతలకు జ్ఞానోదయం కావడం లేదు. వారికి కావలసిం దల్లా అధికార పీటం తప్ప, అభివృద్ధి కాదు. భజనపరులు చుట్టూ ఉంటే అధికారంలో ఉన్నప్పుడు ప్రజా వ్యతిరేకత కనిపించదు. ప్రజలకు డబ్బు పంచితే గంపగుత్తగా ఓట్లు పడతాయని లెక్కలు వేసుకున్న నేటి విపక్ష నేతలు ఆనాడు మళ్లీ తమదే అధికారం అని ఢంకా బజాయించారు. అందుకే అధికారంలో ఉన్నప్పుడు ఒళ్లు దగ్గర పెట్టుకుని పాలన చేయాలి. ఇప్పుడు రేవంత్ రెడ్డి అయినా అదే చేయాలి. ఎందుకంటే భూకబ్జాలపై వస్తున్న ఆరోపణలపై మేల్కోవాలి. వెంటనే ఖండించాలి. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఆయన తనయుడిపై విపరీతమైనా ఆరోపణలు ఉన్నాయి. వీటిని ఖండించకపోవడంతో అనుమానాలు మరింతగా బలపడుతున్నాయి. రేవంత్ ఇలాంటి విషయాలపై ఖచ్చితంగా లేకుంటే వచ్చే ఎన్నికల్లో ఆయన కూడా మూసీలో కొట్టుకు పోవడం ఖాయం. నిర్మాణాత్మక పనులు ఇంకా రేవంత్ మొదలు పెట్ట లేదు. ఎంతసేపు రేషన్ కార్డులు, సన్నబియ్యం, చీరలు, ఫ్రీ బస్సు వంటివే కనిపిస్తున్నాయి. ఇవేవీ అభివృద్ధి కాదని గుర్తించాలి. ఇకపోతే ఆనాడు వైనాట్ 175 అన్న జగన్ ఇప్పుడు మళ్లీ మనదే అధికారం అంటున్నారు. తెలంగాణలో కెటిఆర్ కూడా అదే మాట్లాడుతున్నారు. ఎపిలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళు పూర్తికావస్తోంది. ఇంకేముందీ ప్రజల్లో కూటమి ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఏర్పడిందని, ఇక ఉన్నది రెండేళ్ల కాలమని, చివరి సంవత్సరం అంతా ఎన్నికలకే పోతుందని, తన పాదయాత్ర కూడా ఉంటుందని జగన్ నమ్మబలుతుకున్నారు. అధికారంలో ఉన్నప్పుడు చేసిన అరాచకాలను ప్రజలు మరచిపోరని ఏ పార్టీ అయినా గుర్తించాలి. అధజకారంలో ఉన్నప్పుడు జగన్కు




మావిగన్ ఆలోచన రాలేదు. అంటే అమరావతి మీద ద్వేషంతో చేస్తున్నదే అని వేరుగా చెప్పాల్సిన పనిలేదు. మహా నగరాలతో 'మావిగన్' పోటీ పడుతుందని ప్రచారం కూడా మొదలెట్టారు. రాజ్యాంగంలో రాష్ట్రాలకు రాజధాని అనే పదం లేదని జగన్ చెప్పడం చూస్తుంటే, ఇలాంటి వ్యక్తిని ఎందుకు ఆదరించాలో ప్రజలు కూడా ఆలోచించాలి. హైదరాబాద్ మహా నగరం నుంచి వస్తున్న ఆదాయంతోనే తెలంగాణ నడుస్తోంది. ఇప్పుడు రేవంత్ ఫ్యూచర్ సిటీ అంటున్నారు. ఇది సాధ్యామా అన్నది కూడా ఆలోచించాలి. నగరాలు వాటంతటే అవే రావాలి తప్ప, చేస్తే రావు. అరావతి వేరు...ఫ్యూచర్ సిటీ వేరు అని గుర్తించాలి. ఆంధ్రప్రదేశ్కు ప్రస్తుతం విశాఖపట్నం నుంచి అధికంగా ఆదాయం వస్తోంది. అమరావతి మహా నగరంగా అభివృద్ధి చెందితే రాష్ట్ర ఆదాయం గణనీయంగా పెరుగుతుంది. రైతులు ఇచ్చిన భూములను అభివృద్ధి చేసి, అందులో కొంత భాగాన్ని విక్రయించి ఆ డబ్బుతో మౌలిక వసతులు కల్పించబోతున్నారు. హైదరాబాద్ ఇప్పటి రూపం సంతరించుకోవడానికి మూడు దశాబ్దాలకు పైగా పట్టింది. అభివృద్ధి అనేది నిరంతర పక్రియ. సంకుచితంగా ఆలోచించేవారు అభివృద్ధి గురించి ఆలోచించలేరు. అందుకే రాజకీయాలు వేరు. అభివృద్ధి వేరు. రాజకీయ పార్టీల నేతలకు దూరదృష్టి ఉండాలి. అభివృద్ధిపై అవగాహన ఉండాలి. వందేళ్ల ముందు గురించి ఆలోచించాలి. అంతేగాని రాజకీయాలతో వెనకేసుకుని బతుకుదామనుకునే వారు పాలకులు కాబోరు.

# వేసవిలో నీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు

## గూడూరు గ్రామ సర్పంచ్ బింగి అలివేలు మంగ

**అక్షర కలం బీబీనగర్**



యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలంలోని గూడూరు గ్రామంలో వేసవి కాలంలో మంచినీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని గ్రామ సర్పంచ్ బింగి అలివేలు మంగ శ్రీనివాస్ అన్నారు. బుధవారం గ్రామం లోని వాటర్ ఫిల్టర్ కు మరమ్మతులు చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాటర్ ఫిల్టర్ చెడి పోయిన కారణంగా నీరు ఫిల్టర్ కానీ సందర్భంలో ప్రజల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకొని ఫిల్టర్ లోని ప్రధాన భాగమైన ఫిల్టర్లు, సిలిండర్ మార్చి తగు మరమ్మతులు చేసి పూర్తిస్థాయిలో శుభ్రమైన నీటిని అందిస్తున్నామని ఆమె తెలిపారు. గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ గ్రామ పాలక వర్గానికి సహకరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పాలకవర్గం సభ్యులు పాల్గొన్నారు.

# జిల్లా జడ్జిని కలిసిన నూతనంగా ఎన్నికైన కోదాడ బార్ అసోసియేషన్ కార్యవర్గం



సూర్యాపేట పట్టణంలో జిల్లా కోర్టు నందు బుధవారం కోదాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి ఆదేశానుసారం జిల్లా జడ్జి పి. లక్ష్మీ శారదను నూతనంగా ఎన్నికైన కోదాడ బార్ అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా కోదాడలో నూతన కోర్టు భవనం సముదాయ నిర్మాణ పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తిచేసే విధంగా సహకరించాలని కోరారు మరియు కోదాడ కోర్టులలో కావలసిన సిబ్బందిని నియమించాలని కోరారు. మరియు న్యాయవాదుల సమస్యలపై వారికి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గట్ల నర్సింహారావు ,ప్రధాన కార్యదర్శి రామిశెట్టి రామకృష్ణ, జాయింట్ సెక్రెటరీ జానీ పాషా, ట్రెజరర్ కోదూరూ వెంకటేశ్వరరావు, గాలి శ్రీనివాస్ నాయుడు, సీనియర్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ షేక్ రంజాన్ భాష , బెదుద దుర్గ,పోలూరి హేమలత, ఓరుగంటి ధనలక్ష్మి,ఎస్ కే నాగుల్ పాషా, పిడతల హనుమంతరావు, చెన్న పెద్దబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల వార్షికోత్సవం

**అక్షరకలం కోదాడ**




చిలుకూరు మండలంలోని జెర్రిపోతుల గూడెం గ్రామంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే నాగేశ్వరరావు అధ్యక్షతన 74 వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి జి నరసింహారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులు ఉద్దేశించి సమ సమాజ స్థాపన కోసం చదువు చాలా ముఖ్యమని వివిధ రంగాల్లో ప్రయోజకులుగా ఉన్నవారు ప్రభుత్వ రంగ పాఠశాలలో చదువుకొని వారు అత్యున్నత స్థానాన్ని పొందారని చదువు ఈ సమాజంలో ఉన్న అనేక రుగ్మతలను దూరం చేస్తుందని పాఠశాల మండలం జిల్లా రాష్ట్రస్థాయిలో ఇంకా అభివృద్ధి చెందాలని దీనికి కృషి చేసిన ఉపాధ్యాయ బృందానికి విద్యార్థి విద్యార్థులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు పాఠశాల అభివృద్ధిలో ఎలాంటి అవసరం ఉన్నా కూడా మీ ముందు ఉంటానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు తదనంతరం విద్యార్థినీ విద్యార్థులు పలు సాంస్కృతిక రంగాలలో నృత్య ప్రదర్శనకు గ్రామ ప్రజలు వారి తల్లిదండ్రులు ఆనందంతో గ్రామంలో సంతోష సంబర వాతావరణాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుగులోతు లలిత రమేష్ ఉపసర్పంచ్ దుర్గా నారాయణ గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు అఖిలపక్ష నాయకులు, ఉపాధ్యాయులు గోపిరెడ్డి మల్లికార్జున్ సురేష్ శైలజ మమత ఈశ్వరి పూర్వ ఉపాధ్యాయులు శ్రీనివాస్ వెంకటేశ్వర్లు విద్యార్థిని తల్లిదండ్రులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలి

## జిల్లా షెడ్యూల్ కులాల సంక్షేమ అధికారి పి సాహితీ



**యాదాద్రి భువనగిరి అక్షర కలం**

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఈనెల 14 న జరిగే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను సమిష్టి సహకారంతో ఘనంగా నిర్వహించాలని జిల్లా షెడ్యూల్ కులాల సంక్షేమ అధికారి పి. సాహితీ కోరారు. బుధవారం పట్టణంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ సూపరింటెండెంట్ జ్యోతిర్మయి, ఏ ఎస్ డబ్ల్యూ ఓ సుమంత్ , వార్డెన్ శైలజ, ఆనంద్, సోని, విశ్వనాథం , నాగ సైదులు , జహంగీర్ మహనీయుల ఉత్సవాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి

## ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి వినతి

## సర్పంచ్ కాట్రోతు లక్ష్మి సాగర్ నాయక్

**అక్షర కలం,చౌటుప్పల్:**



సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని కడీల భావితండ సర్పంచ్ కాట్రోతు లక్ష్మి సాగర్ నాయక్ మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని గ్రామ అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చేయాలని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రాన్ని అందజేశారు.ఇందులో భాగంగా నూతన గ్రామ పంచాయతీ భవనం ఏర్పాటు,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం, సి. సి. రోడ్ల నిర్మాణం, గ్రామంలో డ్వాక్రా మహిళలకు సంఘ బందం భవన నిర్మాణం,అంగన్వాడీ కేంద్ర భవనం మొదలైనటువంటివి ఎమ్మెల్యేకు వివరించారు.వెంటనే స్పందించిన ఎమ్మెల్యే అభివృద్ధి పనులను ప్రారంభిస్తామని హామీని ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# కోతుల బెడద నుండి పట్టణ ప్రజలకు విముక్తి

## మున్సిపల్ చైర్‌పర్సన్ పున్నా శైలజ వెంకటేశ్వర్లు

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న చైర్‌పర్సన్

**అక్షరకలం దేవరకొండ**

దేవరకొండ పట్టణంలో గత కొంతకాలంగా ప్రజలను కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న కోతుల బెడదను నివారించేందుకు మున్సిపల్ యంత్రాంగం నడుం బిగించింది. మున్సిపల్ చైర్‌పర్సన్ పున్నా శైలజ వెంకటేశ్వర్లు ప్రత్యేక చొరవతో పట్టణంలో కోతుల నివారణ చర్యలు చేపట్టారు. ఎన్నికల సమయంలో మరియు కౌన్సిల్ సమావేశాల్లో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు, కోతుల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతానని చెప్పిన చైర్‌పర్సన్, ఆ దిశగా వేగంగా అడుగులు వేశారు. పట్టణంలోని వివిధ వార్డుల్లో సంచరిస్తూ ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్న కోతులను పట్టుకోవాలని అధికారులను ఆదేశించారు.

### 55 కోతుల బంధనం.. అడవిలోకి తరలింపు...

మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్ పర్యవేక్షణలో, ఇతర ప్రాంతాల నుండి వచ్చిన ప్రత్యేక కోతులు పట్టే బృందం పట్టణంలో గాలింపు చేపట్టింది. బుధవారం నాటికి సుమారు 55 కోతులను చాకచక్యంగా పట్టుకున్నారు. పట్టుబడ్డ ఈ కోతులను సురక్షితంగా దూరంగా ఉన్న అడవి ప్రాంతంలో వదిలిపెట్టారు.ప్రజల భద్రతే మా ప్రథమ ప్రాధాన్యత. పట్టణంలో కోతుల వల్ల ప్రజలు, ముఖ్యంగా పిల్లలు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో ఈ చర్యలు చేపట్టాం. రాబోయే రోజుల్లో మిగిలిన కోతులను కూడా పట్టుకుని అడవికి తరలిస్తామని మున్సిపల్ చైర్ పర్సన్ పున్నా శైలజ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక


## ఆట

# సంజు శాంసన్ కు కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్ మద్దతు

ఐపీఎల్ 2026 సీజన్లో సీఎస్కే తరఫున ఆడుతున్న సంజు శాంసన్ వరుసగా రెండు మ్యాచ్‌ల్లో విఫలమవ్వడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రాజస్థాన్ రాయల్స్ నుంచి భారీ అంచనాలతో చెన్నై సూపర్ కింగ్స్ జట్టులోకి వచ్చిన సంజు శాంసన్.. ఇప్పటివరకు ఆడిన రెండు ఇన్నింగ్స్‌లలో కేవలం 6, 7 పరుగులు మాత్రమే చేసి నిరాశపరిచాడు. 2026 టీ20 ప్రపంచ కప్‌లో 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్'గా నిలిచిన ప్లేయర్ ఇలా వరుసగా విఫలమవ్వడంతో అభిమానుల నుంచి ఒత్తిడి పెరుగుతోంది. అయితే జట్టు హెడ్ కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్ మాత్రం తమ ఆటగాడికి పూర్తి మద్దతుగా నిలిచారు. మీడియా సమావేశంలో సంజు శాంసన్ ఫామ్ గురించి అడిగిన ప్రశ్నపై స్టీఫెన్ ఫ్లెమింగ్ స్పందిస్తూ.. విమర్శకులకు గట్టి సమాధానం ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ.. " టీ20 క్రికెట్లో ప్రతి మ్యాచ్‌లోనూ పరుగులు సాధించడం సాధ్యం కాదు. సంజు శాంసన్ ప్రస్తుతం మంచి ఫామ్‌లోనే ఉన్నాడు. నెట్స్‌లో సంజు అద్భుతంగా ప్రాక్టీస్ చేస్తున్నాడు. కేవలం రెండు ఇన్నింగ్స్‌ల ఆధారంగా సంజు శాంసన్ సామర్థ్యాన్ని తక్కువగా అంచనా వేయలేం. ఒక్కసారి అతను ఫామ్ అందుకుంటే మ్యాచ్ విన్నర్‌గా నిలుస్తాడు. కాబట్టి సంజు శాంసన్ ఫామ్ గురించి మాకు ఎలాంటి ఆందోళన లేదు" అని స్టీఫెన్ ఫ్లెమింగ్ స్పష్టం చేశాడు. గణాంకాలను పరిశీలిస్తే.. చెన్నైలోని చెపాక్ స్టేడియంలో సంజు శాంసన్ రికార్డు అంత ఆశాజనకంగా లేదు. ఈ స్టేడియంలో ఇప్పటివరకు 6 ఇన్నింగ్స్‌లలో సంజు శాంసన్ కేవలం 66 పరుగులు మాత్రమే చేశాడు. ఇక్కడ సంజు శాంసన్ సగటు 11 కాగా.. స్ట్రైక్ రేట్ 100గా ఉంది. ఐపీఎల్‌లో కనీసం 5 ఇన్నింగ్స్‌లు ఆడిన స్టేడియాల్లో సంజు శాంసన్‌కు ఇదే అత్యల్ప సగటు కావడం గమనార్హం. అయినప్పటికీ.. సీజన్లో ఇంకా చాలా మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయని.. సంజు శాంసన్ ఖచ్చితంగా పుంజుకుంటాడని సీఎస్కే యాజమాన్యం ధీమా వ్యక్తం చేస్తోంది. గత సీజన్లో పాయింట్ల పట్టికలో అట్టడుగున నిలిచిన చెన్నై సూపర్ కింగ్స్.. ఈ సీజన్లో కూడా ఆరంభంలోనే వరుసగా రెండు ఓటములను చవిచూసింది. రాజస్థాన్ రాయల్స్, పంజాబ్ కింగ్స్ జట్లతో జరిగిన మ్యాచ్‌ల్లో ఓటమి పాలైన సీఎస్కే.. ఇప్పుడు తన తదుపరి మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ ఆర్సీబీతో తలపడనుంది. ఆదివారం జరగబోయే ఈ కీలక పోరులోనైనా సంజు శాంసన్ ఫామ్‌లోకి వచ్చి జట్టుకు తొలి విజయాన్ని అందిస్తాడని అభిమానులు ఆశిస్తున్నారు.

# ఐపీఎల్‌లో పోటీ అత్యంత కఠినంగా ఉంటుంది

## ముంబై ఇండియన్స్ హెడ్ కోచ్ మహేళ జయవర్ధనే




**ఐపీఎల్‌లో తమ జట్టు ఐదు టైటిల్స్ గెలిచిందని, కొన్ని జట్లు ఇంకా ఒక్క ట్రోఫీ కూడా అందుకోలేదని ముంబై ఇండియన్స్ హెడ్ కోచ్ మహేళ జయవర్ధనే అన్నాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా ఢిల్లీ క్యాపిటల్స్‌తో మ్యాచ్‌కు ముందు నిర్వహించిన మీడియా సమావేశంలో ఈ వ్యాఖ్యలు చేశాడు. గత ఐదేళ్లుగా ముంబై టైటిల్ గెలవలేదు. ఈ విషయాన్ని మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా.. కొన్ని జట్లు ఒక్క టైటిల్ కూడా గెలవలేదని గుర్తు చేశాడు. ఐపీఎల్ 2020 సీజన్‌లో విజేతగా నిలిచిన ముంబై ఇండియన్స్ తర్వాతి ఐదు సీజన్లలో ఫైనల్ చేరలేకపోయింది. ఈ సీజన్‌ను ఘనంగా ప్రారంభించి 14 ఏళ్ల నిరీక్షణకు తెరదించిన ముంబై ఇండియన్స్.. అదే జోరు కనబర్చాలనే లక్ష్యంతో ఉంది.**

ఢిల్లీ క్యాపిటల్స్‌తో మ్యాచ్‌కు ముందు నిర్వహించిన మీడియా సమావేశంలో జయవర్ధనే మాట్లాడాడు. ఐపీఎల్‌లో పోటీ అత్యంత కఠినంగా ఉంటుందని చెప్పాడు.'పది జట్లతో కూడిన ఐపీఎల్‌లో పోటీ చాలా కఠినంగా ఉంటుంది. గత ఐదేళ్లలో మేం టైటిల్ గెలవలేకపోయాం. కానీ ప్లే ఆఫ్స్ రేసులో నిలిచాం. కాబట్టి మేం సరిగ్గా ఆడలేదనే ప్రశ్నే అనవసరం. గత కొన్నేళ్లుగా తమ జట్టు నిలకడగా రాణిస్తోంది. మా ప్రాసెస్‌పై మాకు నమ్మకం ఉంది. ఇక ముందూ భిన్నంగా చేయాల్సిన అవసరం లేదు. ఐదేళ్ల నుంచి మేం టైటిల్ గెలవలేదు. కానీ ఇప్పటికీ ఒక్క టైటిలూ నెగ్గని జట్లూ ఉన్నాయి. కాబట్టి, దాని గురించి మేం ఆందోళన చెందడం లేదు.'అని మహేల జయవర్ధనే స్పష్టం చేశాడు. ఢిల్లీ క్యాపిటల్స్‌తో మ్యాచ్‌లో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ముంబై ఇండియన్స్.. నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 162 పరుగులు చేసింది. సూర్యకుమార్ యాదవ్(36 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 51) హాఫ్ సెంచరీతో రాణించగా.. రోహిత్ శర్మ(26 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 35) విలువైన పరుగులు చేశాడు. ఢిల్లీ బౌలర్లలో ముఖేష్ కుమార్ రెండు వికెట్లు తీయగా.. లుంగి ఎంగిడి, అక్షర్ పటేల్, విప్రజ్ నిగమ్, నటరాజన్ తలో వికెట్ తీసారు. అనారోగ్యంతో ఈ మ్యాచ్‌కు హార్దిక్ పాండ్యా దూరం కాగా.. సూర్యకుమార్ యాదవ్ తాత్కలిక సారథిగా జట్టును నడిపిస్తున్నాడు. 19 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలో ముంబై ఇండియన్స్, చెన్నై సూపర్ కింగ్స్ ఐదేసి సార్లు విజేతగా నిలవగా.. కేకేఆర్ మూడు టైటిల్స్ అందుకుంది. రాజస్థాన్ రాయల్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్సీబీ), డెక్కన్ ఛార్జర్స్, గుజరాత్ టైటాన్స్ ఒక్కో టైటిల్ గెలిచాయి.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

## సినిమా

CINEMA



# అట్లీ, అల్లు అర్జున్ మూవీ పోస్టర్ విడుదల

అల్లు అర్జున్ హీరోగా అట్లీ దర్శకత్వంలో ఓ పాన్ ఇండియా సినిమా రూపొందుతోన్న విషయం తెలిసిందే. 'ఎఎ22ఎక్స్ 6'గా ఇది ప్రచారంలో ఉంది. తాజాగా దీనికి సంబంధించిన అప్‌డేట్‌ను చిత్రబృందం పంచుకుంది. అల్లు అర్జున్ పుట్టినరోజు సందర్భంగా బుధవారం దీని టైటిల్‌ను ప్రకటించనున్నట్లు వెల్లడించింది. ఈ విషయాన్ని తెలుపుతూ టీమ్ పంచుకున్న పోస్టర్ అందరిలో ఆసక్తి కలిగించింది. సాధారణంగా టైటిల్ ప్రకటన అంటే హీరో లుక్‌కు సంబంధించిన పోస్టర్‌ను పంచుకుంటారు. కానీ టీమ్ మాత్రం జంతువు పంజా ఉన్న పోస్టర్‌ను షేర్ చేసింది. దీంతో ఈ సినిమా థీమ్‌పై సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. అట్లీ ఏం ప్లాన్ చేస్తున్నారంటూ కామెంట్స్ చేస్తున్నారు. పునర్జన్మల కాన్సెప్ట్‌తో ముడిపడి ఉండే సైన్స్‌ఫిక్షన్ మూవీగా ఇది ముస్తాబవుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇందులో అల్లు అర్జున్ పాత్ర మూడు కోణాల్లో సాగుతుందని సమాచారం. మోషన్ క్యాప్చర్ టెక్నాలజీ వినియోగంతో పాటు... విజువల్ ఎఫెక్ట్స్‌కి పెద్దపీట వేస్తూ ఈ సినిమాని భారీస్థాయిలో తెరకెక్కిస్తున్నారు. ఇందులో ముగ్గురు కథానాయికలు ఉన్నట్లు తెలుస్తోంది. వారిలో దీపికా పదుకొణె పేరు ఇప్పటికే ఖరారైంది.

# ప్రభాస్‌తో ఆదిత్య ధర్ మూవీ

'ధురంధర్ 2' ఘన విజయం తర్వాత దర్శకుడు ఆదిత్య ధర్ పేరు ఇండియన్ సినిమా ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు సాధించి, రికార్డుల సునామీ సృష్టించడంతో ఆయన తదుపరి ప్రాజెక్ట్‌పై ఆసక్తి మరింత పెరిగింది. తాజా సమాచారం ప్రకారం, ఆదిత్య ధర్ ఇప్పుడు మరో భారీ ప్రాజెక్ట్‌కు శ్రీకారం చుడుతున్నారని తెలుస్తోంది.టాలీవుడ్, కోలీవుడ్ ఇండస్ట్రీలను కలిపి పాన్ ఇండియా స్థాయిలో ఇండియన్ సినిమాను షేక్ చేసేలా ఓ మల్టీస్టారర్‌ను తెరకెక్కించాలనే ఆలోచనలో ఉన్నారట. ఆ చిత్రంలో ప్రభాస్,సూర్య కలిసి నటించబోతున్నారని బాలీవుడ్ సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఈ ప్రాజెక్ట్ హై వోల్టేజ్ మాస్ యాక్షన్ థ్రిల్లర్‌గా ఉండబోతోందని టాక్. ఇద్దరు స్టార్ హీరోలు కావడంతో వారి పాత్రలకు సమాన ప్రాధాన్యం ఉండేలా పవర్‌ఫుల్ క్యారెక్టర్స్‌ను రూపొందిస్తున్నారని సమాచారం. కథ కూడా పాన్ ఇండియా రేంజ్‌లో ఉండి, దేశ విదేశాల్లోని పలు ఇంటర్నేషనల్ లొకేషన్స్‌లో షూటింగ్ ఎ÷–లాన్ చేస్తున్నారట.ప్రభాస్‌కు ఉన్న పాన్ ఇండియా మార్కెట్, సూర్యకు ఉన్న నటనా ప్రతిభ ఈ రెండు కలిస్తే బాక్సాఫీస్ వద్ద భారీ సంచలనం ఖాయం అని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. ముఖ్యంగా యాక్షన్ సీక్వెన్స్‌లు, ఎమోషనల్ డ్రామా మధ్య మంచి బ్యాలెన్స్ ఉండేలా స్క్రిప్ట్ సిద్ధం చేస్తున్నారట. అయితే ఈ ప్రాజెక్ట్‌పై ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. అయినప్పటికీ ఈ వార్తలు సోషల్ మీడియా, సినీ వర్గాల్లో వైరల్ అవుతూ అభిమానుల్లో ఆసక్తిని పెంచుతున్నాయి.



# అవును పెళ్లయ్యింది.. ..నలుగురు పిల్లలు

కొన్ని రోజులుగా నటి త్రిష పేరు సోషల్ మీడియాలో వైరలవుతోన్న విషయం తెలిసిందే. నటుడు, టీవీకే అధినేత విజయ్‌తో ఆమె రిలేషన్‌లో ఉన్నట్లు వార్తలు వచ్చాయి. తాజాగా త్రిష సినిమాలు మానేస్తున్నారని నటుడు చిత్రా లక్ష్మణన్ ఓ యూట్యూబ్ ఇంటర్వ్యూలో చెప్పడం తీవ్ర చర్చకు దారితీసింది. దీనిపై ఆమె తనదైన స్టైల్‌లో కౌంటర్ ఇచ్చారు. ఇన్‌స్టా స్టోరీలో ఈ వ్యాఖ్యలపై పరోక్షంగా స్పందించారు. అవును సినిమాలు మానేశాను. ఒక పెద్ద వ్యాపారవేత్తను పెళ్లి చేసుకొని నలుగురు పిల్లల్ని కన్నాను. మీ ఊహాగానాలకు ఇది సరిపోతుందా?. ఈరోజు మీరు వార్తలు రాసుకోవడానికి ఇది చాలా.. మరేదైనా జోడించమంటారా' అంటూ వ్యంగ్యంగా రాసుకొచ్చారు.. దీంతో ఆమె సినిమాలు మానేయనున్నారంటూ వస్తోన్న వార్తలకు చెక్ పడినట్లైంది. అసలేం జరిగిందంటే.. యూట్యూబ్ వేదికగా ఓ నెటిజన్ అడిగిన ప్రశ్నకు చిత్రా లక్ష్మణన్ బదులిచ్చారు. ఇకపై సినిమాల్లో కొనసాగాలని త్రిష అనుకోవడం లేదని.. అవకాశాలనూ అందిపుచ్చుకోవడం లేదన్నారు. దీంతో ఎన్నో ఊహాగానాలు మొదలయ్యాయి. ఆమె పాలిటిక్స్‌పై ఫోకస్ పెట్టనున్నారని వార్తలు వచ్చాయి. తాజా పోస్ట్‌తో వీటికి తనదైన స్టైల్‌లో త్రిష బదులిచ్చారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ–సూర్యాపేట–యాదాద్రి

# దేవరకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా గోడ పత్రిక ఆవిష్కరణ




అక్షరకలం దేవరకొండ

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ ఆధ్వర్యంలో నిర్వహించనున్న జాబ్ మేళాకు సంబంధించిన గోడ పత్రికను మంగళవారం దేవరకొండలోని ఎం.కె.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) లో ఆవిష్కరించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రమావత్ రవి, కోఆర్డినేటర్ డాక్టర్ వి. మకట్లాల్‌తో కలిసి ఈ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రమావత్ రవి మాట్లాడుతూ.. సార్వత్రిక విశ్వవిద్యాలయంలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు చదువుతో పాటుగా అప్రెంటిస్ కింద ఉద్యోగ అవకాశాలు పొందేందుకు ఈ జాబ్ మేళా ఒక మంచి వేదిక అని పేర్కొన్నారు. విద్యార్థులు ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని కెరీర్‌లో స్థిరపడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు మరియు పాల్గొన్నారు.

# నగర అభివృద్ధిపై మునిసిపల్ కమిషనర్ సమగ్ర సమీక్ష

గడువు లోగా 'సెన్సస్ -2027' పనులు పూర్తి చేయాలని ఆదేశం





అక్షరకలం నల్గొండ

నగర అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నల్గొండ మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో కమిషనర్ గారు ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో రాబోయే సెన్సస్ – 2027 సన్నాహాలు, తాగునీటి సరఫరా, ఆస్తి పన్ను వసూళ్లు, పారిశుధ్యం, మెప్మా కార్యకలాపాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. సెన్సస్--2027 (జనగణన), ఎన్యూమరేషన్ బ్లాకుల సృష్టి ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. నిర్దేశించిన గడువులోగా ఈ ప్రక్రియ పూర్తి కావాలని స్పష్టం చేశారు. ప్రభుత్వం కల్పిస్తున్న 5శాతం రిబేట్ గడువుపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించి, వసూళ్లను వేగవంతం చేయాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. స్వచ్ఛందంగా వచ్చి పన్ను చెల్లించిన సీనియర్ సిటిజన్లకు ఈ సందర్భంగా కమిషనర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నగరంలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలని, పైపులైన్ లీకేజీలు ఉంటే వెంటనే మరమ్మత్తులు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, జవాన్లు ప్రతిరోజూ క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని, కార్మికుల హాజరు చెత్త సేకరణ వాహనాల పనితీరును నిరంతరం ట్రాక్ చేయాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న మెప్మా ఫైళ్లను తక్షణమే పరిష్కరించాలని, కొత్త ట్రేడ్ లైసెన్సుల జారీ మరియు పాత వాటి పునరుద్ధరణపై దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. వార్డ్ అధికారులు తమ పరిధిలోని సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తిస్తూ, అన్ని విభాగాలతో సమన్వయం చేసుకుంటూ నల్గొండ నగరాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో మునిసిపల్ డిఈ, ఏఈలు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, వార్డ్ అధికారులు, శానిటరీ సిబ్బంది, మెప్మా ప్రతినిధులు పాల్గొన్నారు. కమిషనర్ ఆదేశాల మేరకు విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేస్తామని సిబ్బంది ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

# లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వాల్సిందే: బాబు రామ్ నాయక్ డిమాండ్

అక్షరకలం దేవరకొండ

తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో లంబాడీ సామాజిక వర్గానికి తక్షణమే సముచిత స్థానం కల్పించాలని రైట్ టు ఇన్ఫర్మేషన్ సర్వీస్ సొసైటీ మరియు గిరిజన జాయింట్ యాక్షన్ కమిటీ ప్రతినిధి కె. బాబు రామ్ నాయక్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో 40 నుంచి 50 లక్షల జనాభా ఉన్న లంబాడీలకు క్యాబినెట్‌లో ప్రాతినిధ్యం కల్పించాలి. గత ఎన్నికల్లో 45 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ విజయానికి లంబాడీలే కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. 2025 జూలైలో ఢిల్లీలో జరిగిన ఆందోళన సందర్భంగా ఏఐసీసీ నేతలు ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలి. రాబోయే మంత్రివర్గ విస్తరణలో లంబాడీ గిరిజన ప్రతినిధికి చోటు కల్పించకపోతే, రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని బాబు రామ్ నాయక్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



# ధాన్యం కొనుగోలులో రైతులను ఇబ్బంది పెడితే సహించం

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హెచ్చరిక

మిల్లర్లు, అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచన

నల్గొండ జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం

అవసరమైతే రాత్రి వేళల్లోనూ కొనుగోళ్లు

లారీల కొరత లేకుండా చూడాలని అధికారులకు మంత్రి ఆదేశాలు

సన్నాలకు రూ. 500 బోనస్ ఇస్తున్న రైతు ప్రభుత్వం మాది... మంత్రి వెంకటరెడ్డి







ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం

రబీ ధాన్యంకొనుగోలులో రైతులను ఇబ్బంది పెడితే సహించేది లేదని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఆరుగాలం కష్టపడి పంట పండించిన రైతును కొనుగోలుదారులు లేదా మిల్లర్లు ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఎండలను దృష్టిలో ఉంచుకొని కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంట వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని ఆయన అధికారులను ఆదేశించారు. బుధవారం మంత్రి నల్గొండ జిల్లా, నల్గొండ, కనగల్ మండలాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. అంతేకాక ఇదివరకే ప్రారంభించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. ముందుగా నల్గొండ మండలం జి. చెన్నారం గ్రామం శివారులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు. అనంతరం కనగల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి తనిఖీ చేసి ధాన్యం కొనుగోలుకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. లారీల సమస్య ఉన్నట్లు నిర్వాహకులు మంత్రి దృష్టికి తీసుకురాగా వెంటనే కాంట్రాక్టర్ తో మాట్లాడి కనగల్ మండల కేంద్రంలో అవసరమైన లారీలు ఏర్పాటు చేయాలని, ఎట్టి పరిస్థితులలో కొనుగోలు చేసిన ధాన్యం ఆగడానికి వీలులేదని, కనగల్ లో 6, జి ఎడవల్లిల్లో 8 లారీలు ఏర్పాటు చేయాలన్నారు. ఎండాకాలమైనందున ధాన్యం తేమ శాతం లో ఎలాంటి ఇబ్బంది లేదని, అలాగే తాలు, తరుగు సమస్య కూడా లేనందున కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంట వెంటనే కొనుగోలు చేయాలని, అవసరమైతే రాత్రి సమయంలో లైట్లు ఏర్పాటు చేసి ధాన్యాన్ని కొనుగోలు చేసి పంపించాలన్నారు. హమాలీల సమస్య లేకుండా చూసుకోవాలని చెప్పారు. అనంతరం మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ, జిల్లాలో ధాన్యం సేకరణ ప్రక్రియ ప్రారంభమైందని, క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్ తో పాటు, రెవెన్యూ అదనపు కలెక్టర్, పౌరసరఫరాలు, మార్కెటింగ్, వ్యవసాయ రెవెన్యూ అధికారులందరూ ధాన్యం కొనుగోలును పర్యవేక్షిస్తున్నారని, ట్రాన్స్పోర్ట్ హమాలీలు, ఇతర సదుపాయాల సౌకర్యాల సమస్య లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని మంత్రి వెల్లడించారు. ధాన్యం కొనుగోలు విషయమై రైతులు ఎక్కడ ధర్నాలు చేయాల్సిన అవసరం లేదని, గత ప్రభుత్వ హయాంలో ధాన్యం కొనుగోలుకు రైతులు ఎంతో ఇబ్బందులకు గురయ్యారని తెలిపారు. ధాన్యం కొనుహులుకై జిల్లాలో ఐకెపి , పిఎసిఎస్ ల ద్వారా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందని, నల్గొండ ,మిర్యాలగూడ ప్రాంతంలో అత్యధికంగా ధాన్యం వచ్చే ప్రాంతాలలో వీటిని ప్రారంభించినట్లు వెల్లడించారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి రైస్ మిల్లర్ల సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి, పౌరసరఫరాల మంత్రితో మాట్లాడి పరిష్కరిస్తామని మంత్రి తెలిపారు. అవసరమైతే లైట్లు ఏర్పాటు చేసి రాత్రి సమయంలో కూడా ధాన్యం కొనుగోలు చేసి త్వరగా ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని పునరుద్ఘాటించారు. ఇందుకుగాను కొనుగోలు కేంద్రాలను రైస్ మిల్లులకు ముందే టాగింగ్ చేయడం జరిగిందని, ప్రతి రోజు ధాన్యం కొనుగోలను పర్యవేక్షించడం జరుగుతున్నదని తెలిపారు. తమది రైతు ప్రభుత్వమని, రైతు పండించిన సన్న ధాన్యానికి 500 రూపాయల బోనస్ కూడా ఇవ్వడం జరిగిందని, దొడ్డు ధాన్యం రేటు కూడా పెంచామని తెలిపారు. ఐకెపి మహిళా సంఘాలకు ధాన్యం నిల్వ ఉంచేందుకు 30 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన గోదాముల ను నిర్మిస్తామని అన్నారు .జిల్లాలో ఏఎమ్ఆర్పి కాల్వల ద్వారా ధాన్యం అత్యధికంగా పండించడం జరుగుతున్నదని ,ఎస్ఎల్బీసీ పూర్తి అయితే ఇంకా ఎక్కువ ధాన్యం వస్తుందన్నారు. 450 కోట్ల రూపాయలతో ఎంఆర్పి కాలువల లైనింగును చేపట్టడం జరిగిందని, పూర్తిస్థాయిలో కాలువలకు నీరు వస్తే కనగల్ చెరువును నింపుతామని, అధికారులు, మిల్లర్లు రైతులకు సహకరించాలని, ఏ ఒక్క రైతును ఇబ్బంది పెట్టవద్దని, వారం రోజులపాటు రాత్రి, పగలు అందరూ కష్టపడి పనిచేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియను సజావుగా పూర్తి చేయాలన్నారు. ఈ విషయంలో రైస్ మిల్లర్లు ప్రభుత్వానికి పూర్తి సహకారం అందించాలని అన్నారు .జిల్లా కలెక్టర్ ప్రతిరోజు ధాన్యం కొనుగోలు పై వీడియో కాన్ఫరెన్స్, టెలికాన్ఫరెన్స్ నిర్వహించి పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలన్నారు. అనంతరం మంత్రి కనగల్ మండలం జి.ఎడవల్లి, కురంపల్లి లలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్, జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశం, జిల్లా సహకార అధికారి పత్యానాయక్, డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి, మార్కెటింగ్ శాఖ ఏడి ఛాయాదేవి, మండలాల ప్రజాప్రతినిధులు, మండల అధికారులు, తదితరులు మంత్రి వెంట ఉన్నారు.

# గర్భిణీలు, బాలింతలు అంగన్‌వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి:

2 వార్డ్ కౌన్సిలర్ షబానా అజీమ్ పిలుపు

నల్గొండ జిల్లా చిట్యాల



మున్సిపాలిటీ పరిధిలోని 4వ అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం ఆరోగ్య లక్ష్మి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక కౌన్సిలర్ షబానాఅజీమ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ఆరోగ్య లక్ష్మి' పథకం కింద ప్రతి ఒక్క గర్భిణీ స్త్రీ, బాలింత అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చి పోషక విలువలతో కూడిన భోజనాన్ని తీసుకోవాలని కోరారు. తద్వారా తల్లీబిడ్డల ఆరోగ్యం మెరుగుపడుతుందని సూచించారు. 3 నుండి 6 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరి పేర్లను తప్పనిసరిగా అంగన్‌వాడీ కేంద్రాల్లో నమోదు చేయించాలి అని తెలిపారు .అంగన్‌వాడీల్లో నాణ్యమైన పూర్వ ప్రాథమిక విద్యతో పాటు, బలమైన పోషకాహారాన్ని ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. అనంతరం అంగన్వాడి కేంద్రంలోని చిన్న పిల్లలకు కౌన్సిలర్ చేతుల మీదుగా పండ్లను పంపిణీ చేశారు ?ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎన్. సునీత, అంగన్‌వాడీ టీచర్ కె. మమత, ఆయా జలేదా, అలాగే వార్డులోని గర్భిణీలు, బాలింతలు , మహిళలు పాల్గొన్నారు.

# దేశానికే ఆదర్శంగా "నల్గొండ కేంద్రీయ విద్యాలయం"

విద్యాలయానికి జాతీయ స్థాయి 5-స్టార్ రేటింగ్ కైవసం

పర్యావరణ పరిరక్షణలో అగ్రస్థానం

ప్రిన్సిపాల్ శ్రీనివాస్

అక్షరకలం నల్గొండ






నల్గొండ కేంద్రీయ విద్యాలయం మరో అరుదైన ఘనతను సొంతం చేసుకుంది. కేవలం విద్యాబోధనలోనే కాకుండా, పర్యావరణ పరిరక్షణలోనూ అద్భుతమైన ప్రతిభ కనబరుస్తూ జాతీయ స్థాయిలో 5 స్టార్ రేటింగ్ సాధించింది. ప్రకృతిని ప్రేమిస్తూ, లభ్యమవుతున్న వనరులను పొదుపుగా వాడుకుంటూ ఈ పాఠశాల దేశానికే ఆదర్శంగా నిలిచిందని జాతీయ స్థాయి సంస్థలు ఈ రేటింగ్‌ను ఖరారు చేశాయి.

## ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మాటల్లో....

మా నల్గొండ కేంద్రీయ విద్యాలయానికి ఈ గౌరవం దక్కడం చాలా గర్వకారణంగా ఉంది. దేశవ్యాప్తంగా ఉన్న వందలాది కేంద్రీయ విద్యాలయాల్లో కేవలం మా కేవీకే ఈ ఉన్నత స్థానం లభించడం విశేషం. కేవలం మార్కులు, ర్యాంకులు మాత్రమే కాకుండా, విద్యార్థుల్లో ప్రకృతి పట్ల బాధ్యతను పెంచాలన్న మా ప్రయత్నం నేడు ఫలించింది. వనరుల పొదుపు, పర్యావరణ హితమైన పద్ధతులను పాటించడం వల్లే ఈ 5 –స్టార్ రేటింగ్ సాధ్యమైంది. ఇది కేవలం ఒక్కరి కృషితో సాధ్యమైంది కాదు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది అందరి సమష్టి కృషికి దక్కిన గొప్ప గౌరవమిది. భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో పాఠశాలను మరిన్ని ఉన్నత శిఖరాలకు తీసుకెళ్తాం. పాఠశాల ఆవరణలో మొక్కల పెంపకం, నీటి పొదుపు, వ్యర్థాల నిర్వహణ వంటి అంశాల్లో పాఠశాల అనుసరిస్తున్న విధానాలు ఈ రేటింగ్ రావడానికి ప్రధాన కారణమని నిపుణులు పేర్కొంటున్నారు. విద్యార్థులకు చిన్నతనం నుండే పర్యావరణ స్పృహ కల్పించడంలో ఈ పాఠశాల ముందంజలో ఉండటంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# పేదలకు నాణ్యమైన వైద్యమే లక్ష్యం

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

- మాన్యం చెల్కలో రూ. 1.91 కోట్లతో నిర్మించిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభం
- ప్రతీక్ ఫౌండేషన్ సహకారంతో అదనపు మౌలిక సదుపాయాలు, మందుల పంపిణీ
- ఆరోగ్య వారోత్సవాల్లో భాగంగా ప్రజలకు చేరువగా మెరుగైన వైద్య సేవలు
- ప్రభుత్వ ఆసుపత్రులపై ఒత్తిడి తగ్గించేలా పట్టణ ఆరోగ్య కేంద్రాల బలోపేతం
- త్వరలోనే ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి ఏర్పాటుకు మంత్రి హామీ

ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం

ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా పేదలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఈ నెల 6 నుండి 11 వరకు నిర్వహిస్తున్న ఆరోగ్య వారోత్సవాల సందర్భంగా బుధవారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని మాన్యం చెల్కలో కోటి 91 లక్ష రూపాయల వ్యయంతో నిర్మించిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో రోగుల సంఖ్య విపరీతంగా పెరిగి పోవడాన్ని దృష్టిలో ఉంచుకొని మాన్యం చెల్క పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వ నిధులతో పాటు, ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా 50 లక్షల రూపాయల వ్యయంతో అవసరమైన మౌలిక సదుపాయాలు, డాక్టర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మాన్యం చెల్క యు పిహెచ్ సి కి నూతన భవనాన్ని నిర్మించడమే కాకుండా, అవసరమైన మెడికల్ సామాగ్రిని ఏర్పాటు చేయడం జరిగిందని . ఇంకా అవసరమైతే ఎక్కువ ఎక్విప్మెంట్ సమకూరుస్తామన్నారు. చుట్టుపక్కల ప్రజలు ,పెద్దవారు గర్భిణీ స్త్రీలకు, మాన్యం చెల్క పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అనువుగా






ఉంటుందని ఇక్కడే అన్ని రకాల వైద్య సేవలు అందించేందుకు ఏర్పాటు చేస్తామని, పరీక్షలతో పాటు, అవసరమైతే ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రికి రిఫర్ చేసే విధంగా వైద్య సేవలు అందించాలని డాక్టర్లకు సూచించారు. కార్పొరేటర్లు వివిధ రకాల జబ్బులతో బాధపడే ప్రజలను గుర్తించి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపించాలని చెప్పారు. నల్గొండ కార్పొరేషన్ అయినందున సిసి రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, మంచి వైద్య సదుపాయాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రతీక్ ఫౌండేషన్ , ఎల్వీ ప్రసాద్ సంయుక్త ఆధ్వర్యంలో మూడెకరాల స్థలంలో కంటి ఆసుపత్రిని నిర్మించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.అనుకోకుండా పట్టణ పి హెచ్ సి లో మందులు అందుబాటులో లేకుంటే ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా ఒక ప్రయివేట్ మెడికల్ షాపును గుర్తించి అవసరమైన అత్యవసర మందులు అందజేసే విధంగా అనుసంధానం చేయడం జరిగిందని, డాక్టర్ల ప్రిస్క్రిప్షన్ ఆధారంగా మందులు ఇవ్వడం జరుగుతుందని, ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోరారు. అవసరమైతే మాన్యం చెల్కపట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అక్షయ ఫౌండేషన్ సహకారంతో ఆసుపత్రికి వచ్చిన రోగులకు ఆహారం ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి వెల్లడించారు. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని డాక్టర్లు, ఆశ వర్కర్లు బాగా పనిచేయాలని, పేద ప్రజలకు మంచి వైద్యం అందించాలని మంత్రి ఆదేశించారు. మాన్యం చెల్క చౌరస్తా సుందరీకరణతో పాటు, విస్తరించి తీర్చిదిద్దడం జరుగుతున్నదని తెలిపారు.

### డాక్టర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి....

నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మాన్యం చెల్క తో పాటు, చుట్టుపక్కల వార్డుల ప్రజలకు పట్టణ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా సొంతంగా 50 లక్షల రూపాయలను పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఇవ్వడం పట్ల ఆమె మంత్రిని అభినందించారు. అన్ని సౌకర్యాలతో ఏర్పాటుచేసిన మాన్యం చెల్కపట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కొన్ని రకాల పరీక్షలను సైతం ఇక్కడే చేసుకోవచ్చని, డాక్టర్లు పేద ప్రజల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వైద్యం అందించాలని కోరారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ విద్యతోపాటు, పేద ప్రజలకు వైద్యం అందించేందుకు మంత్రి చర్యలు తీసుకోవడం అభినందనీయమని అన్నారు.

### మెరుగైన వైద్యాన్ని పొందవచ్చు...

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ మాన్యం చెల్క పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందని, ఆస్పత్రికి అవసరమైతే అదనపు సౌకర్యాలు, మెడికల్ ఎక్విప్మెంట్ కు సహకారం అందించాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. చుట్టుపక్కల ప్రజలు మెరుగైన వైద్యాన్ని ఈ ఆస్పత్రి ద్వారా పొందవచ్చని, ఆసుపత్రి డాక్టర్లు,సిబ్బంది ఆవిధంగా పని చేయాలన్నారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈనెల 6 నుండి 11 వరకు నిర్వహిస్తున్న ఆరోగ్య ఉత్సవాల్లో మాన్యం చెల్క పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని, ఇక్కడ వివిధ రకాల టెస్టులను చేయడం జరుగుతుందని, ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న హెచ్పీవీ వ్యాక్సిన్ ను అందరు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన కోరారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ మాట్లాడారు. డిప్యూటీ మేయర్ అమీర్ అలీ ,ప్రధాన ఆస్పత్రి సూపరింటిండెంట్ నరసింహారావు నేత, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ వేణుగోపాల్ రెడ్డి, జిల్లా టీబి నియంత్రణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, యు పి హెచ్ సి డాక్టర్లు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, అధికారులు ఉన్నారు.

# మైనంపల్లిలో ఘనంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

## - పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం: సర్పంచ్ కొర్ర రాంసింగ్ నాయక్



అక్షరకలం దేవరకొండ

మండల పరిధిలోని మైనంపల్లి గ్రామంలో బుధవారం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కొర్ర రాంసింగ్ నాయక్ పాల్గొని ఆరోగ్య ప్రాముఖ్యతను వివరించారు. సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మంచి పౌష్టికాహారం తీసుకోవాలని, అప్పుడే శారీరక దృఢత్వం కలుగుతుందని సూచించారు. కేవలం ఆహారమే కాకుండా, మన చుట్టూ ఉన్న పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తద్వారా సీజనల్ వ్యాధుల బారి నుండి రక్షణ పొందవచ్చని కోరారు. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అంబేద్కర్, ఎం.ఎల్.హెచ్.పి స్వాతి, ఏ.ఎన్.ఎం విజయ, వార్డు సభ్యులు పులిజాల నాగరాజు, పులిజాల సంతోష వెంకట్, కొర్ర లక్ష్మీ ప్రశాంత్, మూడవత్ దాసు నాయక్, ఉపాధ్యాయులు భాగ్యలక్ష్మి, జగదీష్, ఆశ కార్యకర్తలు అలివేలు, ఝాన్సీ, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే చెల్లించాలి

## ఆర్డీఓకు వినతిపత్రం అందజేసిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్

అక్షరకలం దేవరకొండ

రాష్ట్రంలో గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న రూ. 8,500 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి, సామాజికవేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్త ఆందోళనల్లో భాగంగా బుధవారం దేవరకొండ ఆర్డీఓ



రమణారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగేళ్లుగా ఫీజులు రాకపోవడంతో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని ఎత్తివేయాలనే ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని ఆయన హెచ్చరించారు. హైకోర్టులో ప్రభుత్వం తరఫు న్యాయవాదులు సరైన వాదనలు వినిపించకపోవడం వల్లే విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేయాలనే పరిస్థితి తలెత్తిందని ఆయన విమర్శించారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి హైకోర్టులో ఇంప్లీడ్ పిటిషన్ వేయాలని, సుప్రీంకోర్టు తీర్పుల ప్రకారం విద్యార్థులపై భారం పడకుండా చూడాలని కోరారు. బకాయిలు విడుదల చేయకుంటే పెద్ద ఎత్తున రాస్తా రోకోలు, ధర్నాల ద్వారా ప్రభుత్వాన్ని స్తంభింపజేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పున్న వెంకటేష్ నేత, డబ్బే కార్ పెంటోజి, గిరి వెంకటయ్య గౌడ్, ఎమ్మార్పీఎస్ నాయకులు సహదేవ్, బుర్రి వెంకన్న, బొమ్మగాని శివ గౌడ్, చేరిపల్లి జయలక్ష్మి, పున్న భిక్షమయ్య, భీమ గోని శివ గౌడ్, బొమ్మ శ్రీనివాస్ యాదవ్, లావుడియా భాష నాయక్, జిల్లా రాములు, యాదయ్య చారి, లలిత, రమణ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా అడిషనల్ కోర్టును తరలించే ఆలోచన విరమించుకోవాలి

యాదాద్రి భువనగిరి అక్షర కలం

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని అడిషనల్ జిల్లా కోర్ట్ ను రామన్నపేట కు తరలించే ఆలోచనను హైకోర్టు ఉన్నతాధికారులు ఉపసంహరించుకోవాలని బుధవారం భువనగిరి జిల్లా కేంద్రంలోని జిల్లా కోర్టు న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా భువనగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ విద్యాసాగర్ మాట్లాడుతూ కనీస సౌకర్యాలు లేని రామన్నపేట కు జిల్లా అడిషనల్ కోర్టును తరలిస్తే ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతారని ఆయన అన్నారు. ఇప్పటికే రామన్నపేట పేటకు సీనియర్ కోర్టు మంజూరు చేసారని




ఆయన తెలిపారు. హైకోర్టు కు వెళ్లి చీఫ్ జస్టిస్ ని కలిసి జిల్లా అడిషనల్ కోర్టు తరలించే విషయాన్ని పునరాలోచన చేయాలని, భువనగిరి బార్ అసోసియేషన్ తరపున విజ్ఞప్తి చేస్తామని ఆయన అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో భువనగిరి జిల్లా కోర్టు సీనియర్ న్యాయవాదులు, బార్ అసోసియేషన్ సభ్యులు, యువ న్యాయవాదులు పాల్గొన్నారు.

# జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన కలెక్టర్

యాదాద్రి భువనగిరి అక్షర కలం





యాదాద్రి భువనగిరి జిల్లాలో భూభారతి, ప్రభుత్వ భూములు, సాధా బైనామాలు, సర్, మీ సేవలు, ధాన్యం కొనుగోళ్లు, ఆన్లైన్ ద్వారా ఇసుక సరఫరా తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి తో కలసి సంబంధిత అధికారులతో బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని మినీ మీటింగ్ హాల్లో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో కలెక్టర్ మాట్లడుతూ భూభారతి ద్వారా భూముల రికార్డులను క్షేత్రస్థాయి లో పరిశీలించాలని అన్నారు. రైతులకు పారదర్శక సేవలు అందించాలని తెలిపారు. భూ సమస్యలు, వివాదాలు తక్షణమే పరిష్కరించేందుకు రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టాలని అన్నారు. సాధా బైనామాల సమస్యలను చట్టపరంగా పరిశీలించి, అర్హులైన వారికి న్యాయం చేయాలన్నారు. సర్ ) కార్యక్రమం కింద ఓటరు జాబితాలను ఖచ్చితంగా సవరించాలని, బూత్ స్థాయి అధికారుల పనితీరును పర్యవేక్షించాలని తెలిపారు. మీ సేవ కేంద్రాల ద్వారా ప్రజలకు అందుతున్న సేవలను వేగవంతం చేయాలని, దరఖాస్తులు పెండింగ్ లేకుండా చూడాలని అన్నారు . ప్రజలు ఇబ్బందులు పడకుండా పారదర్శకంగా సేవలు అందించాలని సూచించారు. జిల్లాలో పూర్తిగా ఆన్లైన్ ద్వారా ఇసుక రవాణా జరిగేలా మన ఇసుక వాహనం ఆన్లైన్ బుకింగ్ విధానాన్ని అమలు చేయాలని తహసీల్దార్ లకు సూచించారు. దీనివల్ల ఇసుక అక్రమ రవాణాకు ఆస్కారం ఉండదని అన్నారు.జిల్లా లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. ధాన్యం కొనుగోలు సాఫీగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా రెవిన్యూ అధికారి జయమ్మ,రెవిన్యూ డివిజనల్ అధికారులు కృష్ణారెడ్డి, శేఖర్ రెడ్డి, మండల తహసీల్దార్ లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# గ్యాస్ మాఫియా కు "మాచన" చెక్

అక్షరకలం, చండూరు

గ్యాస్ బండ అయిపోతే మనం సాధారణంగా ఏమ్ చేస్తాం.రీఫిల్ బుక్ చేస్తాం.దాన్ని ఏజన్సీ వారు ఇంటికీ సరఫరా చేస్తారు.ఇది సాధారణంగా జరిగే ప్రక్రియ. కానీ..చండూరు లో గ్యాస్ సిలిండర్ ల డోర్ డెలివరీ ని ప్రహసనశీ చేయడమే గాక.."మేం ఇస్తేనే గ్యాస్ బండ" అనే లా తయారయ్యారు గ్యాస్ మాఫియా.ఎన్నాళ్ళు..మూడు బుక్కు లు ఆరు బండలు అన్న తీరుగా..గుట్టుగా..సాగుతున్న గ్యాస్ అరాచకాలపై పంజా విసిరారు,పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిటీ మాచన రఘునందన్.ఏజన్సీ నుంచి వచ్చే గ్యాస్ బండ లను నేరుగా వినియోగదారులకు చేరనివ్వకుండా.."నా వద్దకే పంపాలి, నేనే ఇవ్వాలి" "నేను అడిగింది ఇవ్వాలి"అన్న చందాన ఇన్నాళ్లు సాగించిన దందా కు తనదైన శైలిలో చెక్ పెట్టారు.డి టి మాచన రఘునందన్.కొన్ని రోజుల కిందట జరిపిన సోదాల్లో.. హైదరాబాద్ నుంచి వచ్చిన ఈ టి ఎఫ్ అధికార బృందానికి విస్తూ పోయే వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి.నేరుగా ఏజన్సీ నుంచి వినియోగదారులకు చేరాల్సిన గ్యాస్ బండ లు.. ఓ వ్యక్తి కి అప్పగించి "నీ ఇష్టం" అన్నట్టుగా అటు డెలివరీ బాయ్ లు,ఇటు గ్యాస్ ఏజన్సీ లు వ్యవహరించి సేవా భావానికి తూట్లు పొడిచారు.ఈ పరిస్థితిని గమనించిన పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిటీ మాచన రఘునందన్ ఈ దందా పై తనదైన శైలిలో సమగ్ర విచారణ జరిపారు."అమ్మో చండూరు కు గ్యాస్ బండ ల ను తీస్క పోతే.. మమ్మల్ని కస్టమర్ కు ఎయ్యనియ్యరు" అనే ఆరోపణలను విన్నారు.తదనంతరం పలువురు "మమ్మల్ని సత్తిరెడ్డి ఈ రకంగా మోసం చేశాడు" అని ఇచ్చిన ఫిర్యాదు తో..గ్యాస్ మాఫియా గా అవతరించిన మద గజం కు మాచన రఘునందన్ అంకుశం అయ్యారు.కేసు నమోదు చేసి అనూహ్యంగా చెక్ పెట్టారు. ఎన్నో ఏళ్ళ నుంచి గ్యాస్ సిలిండర్ల దందా చేస్తున్న ఏనుగు సత్తి రెడ్డి ఇంటికి కి పోలీసులు వెళ్ళి విచారణ జరిపారు.దీంతో.. గ్యాస్ మాఫియా దందా కు ఇక చండూరు లో చెక్ పడ్డట్టే. గ్యాస్ దందా ను తన గుప్పిట పెట్టుకున్న వ్యక్తి పై ఉక్కు పాదం మోపినందుకు రఘునందన్ ను పలువురు అభినందించారు.



అక్షర కలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

## నేలపట్ల గ్రామంలో యువకుడు అదృశ్యం

**అక్షర కలం:చౌటుప్పల్:**




చౌటుప్పల్ మండల పరిధిలోని నేలపట్ల గ్రామానికి చెందిన ఓ యువకుడు అదృష్టమైనట్లు చౌటుప్పల్ ఇన్స్పెక్టర్ జి. మన్మధ కుమార్ బుధవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. నేలపట్ల గ్రామానికి చెందిన డోకే రాజశేఖర్(30) సంవత్సరాలు, తండ్రి అంజయ్య ఇతను బుధవారం మధ్యాహ్నం 1 ఒంటిగంట సమయంలో వ్యవసాయ పొలానికి వెళ్తున్నాను అని ఇంట్లో చెప్పి వెళ్లాడు. తిరిగి రాత్రి అయిన రాకపోవడంతో కుటుంబ సభ్యులు బావి వద్ద, గ్రామంలోని ఇతర ప్రాంతాల్లో వెతికారు. ఆచూకీ తెలియకపోవడంతో అదృశ్యమైన వ్యక్తి అన్న శివశంకర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. రాజశేఖర్ ప్రతిస్థిమితం బాలేదని కుటుంబ సభ్యులు ఫిర్యాదులో పేర్కొన్నారు. బాధితుడి అన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఇతని ఆచూకీ తెలిసినవారు వెంటనే చౌటుప్పల్ పోలీస్ స్టేషన్లో సమాచారం అందించాలని ఇన్స్పెక్టర్ కోరారు.

## శ్రీ శ్రీ శ్రీ రామలింగేశ్వర దేవాలయం నూతన కమిటీ ఎన్నుకోవాలి

### సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి కి పాలకవర్గానికి వినతి పత్రం అందజేత

**అక్షర కలం:చౌటుప్పల్:**





యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని స్థానిక చౌరస్తాలో నారాయణపురం గ్రామస్తుల సహకారంతో శ్రీ శ్రీ శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం పున ప్రారంభమై 10 సంవత్సరాలు అయ్యింది. గత 10 పది సంవత్సరాల నుండి దేవాలయ కమిటీలో నూతన సభ్యత్వాలు తీసుకోలేదు. 10 సంవత్సరాలుగా ఒక్కరే అధ్యక్షులుగా ఉన్నారు. కావున గ్రామంలోని ప్రతి కులానికి, యువకులకు కమిటీలో నూతన సభ్యత్వాలు ఇచ్చి నూతన కమిటీని ఎన్నుకోవాలని గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి కి, ఉప సర్పంచ్ పల్లె మల్లారెడ్డి కి, పంచాయతీ కార్యదర్శి సిహెచ్ నవీన్ కుమార్ కి, వార్డు నెంబర్లు పందుల యాదగిరి గౌడ్, సూరపల్లి వెంకటేష్, సభావత్ రఘునాయక్, బలుగూరి శివ సాగర్, కట్ల వనజ భాస్కర్ చారి, సింగం బిక్షపతి, చింతల శైలజ, సత్యనారాయణ, చిలువేరు రమాదేవి శంకర్, పట్నం బాలకృష్ణ, నీళ్ళ అనిత శంకర్ కు వినతి పత్రం అందజేసిన గ్రామస్తులు గునిగంటి రాజు గౌడ్, ఉప్పల వెంకటేష్, మాజీ వార్డ్ నెంబర్ చిలువేరు సుజాత వెంకటేష్, ఉప్పల నాగరాజు, బానోతు కిరణ్ నాయక్, కొండ నవీన్ గౌడ్, తదితరులు, పాల్గొన్నారు.

## మాత శిశు సంరక్షణకు కృషి.. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 08:**

ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు చేయడం ద్వారా మాత శిశు సంరక్షణకు కృషి చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం సురక్షిత మాతృత్వ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని మాత శిశు ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అనిత, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, ఆర్ఎంఓ శ్రీధర్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, మాతా శిశు సంరక్షణకు ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ అవసరమైన చర్యలు చేపడుతుందని తెలిపారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించడం జరుగుతుందని తెలిపారు. శుద్ధమైన త్రాగునీరు, నాణ్యమైన పోషక ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చని, వ్యాధులకు గురికాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. గర్భిణీల వివరాలు నమోదు చేసి సమయానుసారంగా చేసుకోవలసిన వైద్య పరీక్షలు, తీసుకోవలసిన ఆహారం, పాటించవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించి ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెంపొందించడం జరిగిందని తెలిపారు. ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు జిల్లాలో ఆరోగ్య ఉప కేంద్రాలు, ప్రాథమిక ఆసుపత్రులు, సామాజిక ఆసుపత్రులు, ప్రభుత్వ ఆసుపత్రులు, పల్లె, పట్టణ దవాఖానాలు, ప్రభుత్వ వైద్య, నర్సింగ్ కళాశాలల ద్వారా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం మాతా శిశు ఆసుపత్రి ఉన్న ప్రాంతంలో వరద నీటి ఇబ్బంది ఉన్నందున త్వరలో పూర్తి కానున్న ప్రభుత్వ ఆసుపత్రికి తరలించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ఆసుపత్రిలో అవసరమైన వైద్య పరికరాలు సమకూర్చేందుకు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చర్యలు చేపడతామని తెలిపారు. లక్షెట్టిపేట సామాజిక ఆసుపత్రి, బెల్లంపల్లి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ ద్వారా వైద్య సేవలు అందించడం జరుగుతుందని, జిల్లా కేంద్రంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, చెన్నూరు మండల కేంద్రంలో 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామ, మండల, జిల్లా స్థాయిలలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అధికారుల సమన్వయంతో కృషి చేస్తున్నామని తెలిపారు. ఆశ, ఆరోగ్య కార్యకర్తల నుండి వైద్యుల వరకు గర్భిణులు ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని, వేగవంతమైన సేవలు అందించేందుకు ప్రభుత్వం స్టాఫ్ నర్సులు, సిబ్బందిని నియమించడం జరిగిందని తెలిపారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలతో మర్యాదగా నడుచుకోవాలని, స్నేహపూర్వక వాతావరణంలో వైద్య చికిత్స అందించాలని తెలిపారు. అనంతరం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో నిర్మితమవుతున్న ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధి దిశగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు.



# వైజాగ్ కాలనీ ఎకో-టూరిజం పనులను వెంటనే పునఃప్రారంభించాలి

### గిరిజన సలహా మండలి సమావేశంలో దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ డిమాండ్

**అక్షరకలం దేవరకొండ**



సచివాలయంలో గిరిజన సంక్షేమ శాఖ మంత్రి వర్యులు శ్రీ అడ్లూరి లక్ష్మణ్ గారి అధ్యక్షతన బుధవారం గిరిజన సలహా మండలి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ పాల్గొని నియోజకవర్గంలోని గిరిజన ప్రాంత సమస్యలు, పర్యాటక రంగ అభివృద్ధిపై గళమెత్తారు. నాగార్జునసాగర్ వెనుక జలాల తీరాన ఉన్న వైజాగ్ కాలనీ ఎకో-టూరిజం ప్రాజెక్టు పనులు ప్రస్తుతం నిలిచిపోవడంపై ఎమ్మెల్యే అసంతృప్తి వ్యక్తం చేశారు. నిలిచిపోయిన పనులను తక్షణమే పునఃప్రారంభించాలని ఆయన కమిటీని కోరారు. "వైజాగ్ కాలనీ ప్రాజెక్టు పూర్తయితే దేవరకొండ ప్రాంతం పర్యాటక హబ్‌గా మారుతుంది. దీనివల్ల స్థానిక గిరిజన యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయి" అని ఆయన పేర్కొన్నారు. దేవరకొండ నియోజకవర్గంలోని అటవీ ప్రాంతాల్లో గిరిజనులు ఏళ్ల తరబడి ఎదుర్కొంటున్న భూ సమస్యలను ఎమ్మెల్యే కమిటీ దృష్టికి తీసుకెళ్లారు. అటవీ అధికారుల ఆంక్షల వల్ల గిరిజనులు పడుతున్న ఇబ్బందులను వివరించారు. ఈ సమస్యలకు చట్టబద్ధమైన, శాశ్వత పరిష్కారం చూపి గిరిజన రైతులకు భరోసా కల్పించాలని కోరారు. నియోజకవర్గంలో సహజ సిద్ధమైన అటవీ సంపద, పర్యాటక ప్రాంతాలు పుష్కలంగా ఉన్నాయని, వాటిని గుర్తించి మరిన్ని కొత్త ఎకో-టూరిజం ప్రాజెక్టులను చేపట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తద్వారా వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి సాధ్యమవుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎమ్మెల్యేలు, గిరిజన సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు, అటవీ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# మాతృ మరియు శిశు మరణాలను తగ్గించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు

**యాదాద్రి భువనగిరి అక్షర కలం**







ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో హెల్త్ వీక్ -- డే-3 కార్యక్రమంలో "సేఫ్ మదర్ హుడ్ -- కేర్ ఫర్ మదర్, హెల్త్ ఫర్ ఎవ్రీ డే" అనే థీమ్‌తో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధ్వర్యంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అధ్యక్షతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలో మాతృ మరియు శిశు మరణాలు తగ్గించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. జిల్లాలో వైద్యాధికారులు, సూపర్‌వైజర్లు, సిబ్బంది, ఆశా వర్కర్లు, ఏ ఎన్ ఎం, నర్సింగ్ కళాశాల విద్యార్థులకు సేఫ్ మదర్ హుడ్ పై జిల్లా స్థాయిలో విస్తృత అవగాహన కల్పించారు. ఇందులో 108 మంది సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. శిక్షణలో భాగంగా క్రింది అంశాలపై ప్రత్యేక సెషన్లు నిర్వహించారు. ఏ ఎన్ సీ (గర్భిణీ పరీక్షలు) పై అవగాహన సెషన్ హై రిస్క్ ప్రెగ్నెన్సీ నిర్వహణ సెషన్ పోషణపై అవగాహన -- ముఖ్యంగా రక్తహీనత (అనీమియా) నివారణ హెచ్ బీ ఎన్ ఎ ) సెషన్ కుటుంబ నియంత్రణపై అవగాహన కార్యక్రమం సంకల్ప్ ప్రోటోకాల్ వర్క్‌షాప్ మాతృ మరణాల సమీక్ష ( సమావేశాలు నీ సీ పీ ఎన్ డి టి చట్టం అమలు పై డి ఏ సీ సమావేశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా. మనోహర్, ప్రోగ్రాం అధికారి (వీఎచ్‌) డా. యశోద , డీ సీ హెచ్ ఎస్ డా. చిన్న నాయక్ , గైనకాలజీ విభాగం హెచ్‌వోడి డా. ఇందిర మణి , పీడియాట్రిక్ విభాగం హెచ్‌వోడి డా. నిర్మల , తెలంగాణ వైద్య విధాన పరిషత్‌కు చెందిన గైనకాలజిస్టులు డా. జ్యోతి , డా. స్వప్న రాథోడ్, డా. శ్వేతా ప్రియాంక మరియు డా. స్వరాజ్య లక్ష్మి , అలాగే నర్సింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ పాల్గొని శిక్షణ అందించారు. ఈ కార్యక్రమాల ద్వారా సంబంధిత అధికారులకు, వైద్య సిబ్బందికి సమగ్ర మార్గదర్శకాలు అందించారు ముఖ్యంగా గర్భిణీ స్త్రీల ఆరోగ్య సంరక్షణ, ప్రసవానికి ముందు మరియు తరువాత తీసుకోవాల్సిన జాగ్రత్తలు, హై రిస్క్ కేసుల ముందస్తు గుర్తింపు మరియు సమయానుకూల చికిత్సపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి గర్భిణీ స్త్రీ సురక్షితంగా ప్రసవం జరగే విధంగా కార్యాచరణ ప్రణాళిక (ూమ్షిఅశీఅ ్రాశ్రీఖఅ) సిద్ధం చేసుకోవాలని సూచించారు. ప్రసవానికి సిద్ధంగా ఉన్న ప్రతి గర్భిణీ స్త్రీని సమీపంలో ఉన్న ట్యాగ్ చేసిన ఆసుపత్రులకు అనుసంధానం చేయాలని తెలిపారు. అలాగే ప్రతి గర్భిణీకి సాధ్యమైనంత వరకు నార్మల్ డెలివరీ జరిగేలా వైద్య సిబ్బంది కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. మనోహర్ మాట్లాడుతూ జిల్లాలోని వైద్య సిబ్బంది అందరూ నిబద్ధతతో పనిచేసి, గర్భిణీ స్త్రీలకు మరియు శిశువులకు నాణ్యమైన సేవలు అందించాలని సూచించారు. సిబ్బంది ఆరోగ్యంగా అప్రమత్తంగా ఉన్నప్పుడే ప్రజలకు ఉత్తమ సేవలు అందించగలరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, వైద్యులు, ఏ ఎన్ ఎం, ఆశా వర్కర్లు, నర్సింగ్ విద్యార్థులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# పసి పిల్లలతో మమేకమై....

### బాల్య స్మృతులను నెమరేసుకుంటూ...... అంగన్వాడీ కేంద్రాల్లో పర్యటించిన జిల్లా కలెక్టర్







**యాదాద్రి భువనగిరి అక్షర కలం**

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి బుధవారం యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో పసి పిల్లలతో మమేకమై గడిపారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలతో కలిసి గడిపారు. పిల్లలతో స్వయంగా మాట్లాడి, పిల్లలతో ఆంగ్ల అక్షరాలు పిల్లలతో రాయించి, చదివించారు. పిల్లల ప్రతిభను ప్రోత్సహించారు. పిల్లలకు అందించే పౌష్టికాహారం పై ఆరాతీశారు. అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రంలో నిర్వహణ, అందిస్తున్న సేవలను సమగ్రంగా పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రంలో మొత్తం ఎంతమంది పిల్లలు నమోదు అయ్యారని , ప్రతి రోజు పిల్లలు ఎంత మంది అంగన్వాడీ కేంద్రానికి వస్తున్నారని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు ప్రతిరోజు ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారం రుచికరమైన, నాణ్యమైన ఆహారం అందించాలని సూచించారు. పిల్లలకు వడ్డించిన భోజనాన్ని స్వయంగా పరిశీలించి, ఆహార నాణ్యత, పరిశుభ్రత ప్రమాణాలను తనిఖీ చేశారు. ఆహారం తయారీలో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సిబ్బందికి సూచించారు. చిన్నారుల పై ప్రత్యేకంగా దృష్టి సారించాలని అన్నారు. రోజువారీగా పిల్లలకు నిర్వహించే విద్యా, వినోద కార్యక్రమాలు ఏమిటి అని అడిగి తెలుసుకున్నారు. గర్భిణీలు, బాలింతలకు అందించే సేవలు కూడా సక్రమంగా ఉండాలని, వారికి అవసరమైన పోషకాహారం అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. అంగన్వాడీ కేంద్రం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు.

అక్షరకలం

# పక్కగా ఇండ్ల గణన బ్లాక్ తయారు చేయాలి...

## - జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్...



**మెదక్/ కొల్చారం ఏప్రిల్ 08( అక్షర కలం):-**

పక్కగా ఇండ్ల గణన బ్లాక్ తయారు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు.బుధవారం కలెక్టరేట్లోని సమావేశం మందిరంలో జనగణన అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. జనగణలో భాగంగా పక్కాగా ఇండ్ల గణనా బ్లాకులు తయారు చేయాలని అధికారులకు సూచించారు. క్షేత్రస్థాయిలో 9 మంది అధికారులు టీం గా ఏర్పడి క్లస్టర్ లో జరుగుతున్న గణనలో పలు సందేహాలు నివృత్తి చేస్తారని తెలిపారు. జనాభా, గ్రామ ,మండల, పట్టణ ,సరిహద్దుల పై పలు సూచనలు చేస్తారని తెలిపారు. టీం సభ్యులు, జనాభా గణాంక అధికారులు సమన్వయంతో ఇండ్ల గణన బ్లాక్ లిస్టు పక్కగా తయారు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, ఈడియం సందీప్, తాహాసిల్దారులు, గణాంక అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి జిల్లాలో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ విస్తృత పర్యటన

### అంగన్వాడీ కేంద్రాలు తనిఖీ చేసిన శృతి హోజా

### ఫ్రీ స్కూల్ విద్యా విధానం పరిశీలించిన డైరెక్టర్





**యాదాద్రి భువనగిరి అక్షర కలం**

తెలంగాణ రాష్ట్ర స్త్రీ , శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ శృతి హోజా బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లాలో విస్తృతంగా పర్యటించారు. ప్రథమంగా బీబీనగర్ మండల కేంద్రంలోని 5,6, అంగన్వాడీ కేంద్రాలను, మండలం లోని రాముని గుండ్ల తండాను సందర్శించి అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు కల్పిస్తున్న మౌలిక వసతులపై, పౌష్టికాహారం పై అరా తీశారు. అంగన్వాడీ కేంద్రాల్లో పోషకాహార నిల్వలను పరిశీలించారు. గ్రామ సర్పంచ్, అంగన్వాడీ కేంద్రం లోని పిల్లలతో, బాలింతలతో మాట్లాడారు. ఈ సందర్భంగా శృతి హోజా మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల హాజరు శాతం పెంచాలని, గర్భిణీ స్త్రీలు, బాలింతలకు ఆరోగ్య లక్ష్మీ భోజనాన్ని సక్రమంగా అందించాలని సూచించారు. ఫ్రీ స్కూల్ విద్యా విధానం ఎలా ఉంది అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం భువనగిరి జిల్లా కేంద్రంలోని సింగన్న గూడెంలో నిర్మాణం లో ఉన్న చిల్డ్రన్ హోం, మాసుకుంట లోని సఖీ సెంటర్ భవనాలను ఆమె పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి నర్సింహారావు, సీ డీ పీ ఓ శైలజ, అంగన్వాడీ సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# జైపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ గా ఆకారం రమేష్

**మందమర్రి, ఏప్రిల్ 08 అక్షర కలం ప్రతినిధి:**



పట్టణానికి చెందిన డిసిసి కార్యదర్శి ఆకారం రమేష్ ను జైపూర్ మండల ఇంచార్జ్ గా నియామిస్తూ, ఇటీవల డిసిసి అధ్యక్షుడు పిన్నింటి రఘునాథ్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆకారం రమేష్ బుధవారం విలేకరులతో మాట్లాడుతూ, జైపూర్ లో కాంగ్రెస్ నాయకులను సమన్వయం చేసుకుంటూ, పార్టీని మరింత బలోపేతం చేస్తూ, ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి పేదవాడికి అందేలా చేయడమే లక్ష్యంగా పని చేస్తానని తెలిపారు. ఈ అవకాశం కలిపించిన రాష్ట్ర మంత్రి, చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి కి, పెద్దపల్లి ఎంపి గడ్డం వంశీకృష్ణ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# పోటు రంగారావుపై దేశద్రోహ కేసు విచారణకు రమ్మనడం సిగ్గుచేటు --నాయిని రాజు.

**అక్షర కలం / ఇల్లెందు.**

సిపిఐ ఎంఎల్ ప్రజాపందా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావుపై దేశద్రోహ కేసు ( ఎన్ఐఏ ) విచారణకు రమ్మని పిలవడం సిగ్గుచేటు అని సిపిఐ ఎంఎల్ ప్రజాపందాల జిల్లా సహాయ కార్యదర్శి నాయని రాజు అన్నారు. బుధవారం ఎల్లన్న భవనంలో సిపిఐ ఎంఎల్ ప్రజా పందా ముఖ్యుల సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి నాయిని రాజు పాల్గొని మాట్లాడుతూ, బిజెపి ప్రభుత్వం, తన రహస్య ఏజెండాను అమలు చేస్తుందని దేశంలో బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడినటువంటి వాళ్ళని జైల్లో పెట్టడం ఈ దేశంలో ప్రశ్నించే గొంతుకులను లేకుండా చేయటం అందుకు బిజెపి ప్రభుత్వం తన జేబు సంస్థలైనటువంటి ఎన్ఐఏ లాంటి సంస్థలను ఉపయోగించుకుంటుందని నాయిని రాజు సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ప్రజాస్వామిక దేశమేన అనే అనుమానాన్ని వ్యక్తం చేశారు. కేంద్ర బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడిన అనేకమంది, మేధావులను ప్రజా నాయకులను విప్లవకారులను జర్నలిస్టులను, హత్యలను చేయించడం జైళ్లల్లో పెట్టడం బిజెపి ప్రభుత్వానికి రివాజుగా మారిందన్నారు. ఈ పద్ధతిని మార్చుకోకపోతే దేశవ్యాప్తంగా ఆందోళన చేస్తామని వెంటనే రాష్ట్ర పార్టీ కార్యదర్శి రంగారావు మీద అక్రమంగా ఎన్ఐఏ కేసు మోపి విచారణకు రమ్మనే, తప్పుడు నోటీసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో



ఇల్లందు డివిజన్ సహాయ కార్యదర్శి రేస్ బోస్ ఏఐయుకేస్ జిల్లా అధ్యక్షులు బుర్ర వెంకన్న, టియు సిఐ జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిషేధిత గుట్కా ప్యాకెట్ల పట్టివేత: - ధన్వాడ ఎస్సై వెంకటేష్ గౌడ్ ;

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, ఏప్రిల్,08)**



ధన్వాడ: ధన్వాడ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రధాన రహదారిపై ధన్వాడ పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా ప్యాసింజర్ ఆటోలో తనిఖీ చేయగా అందులో ప్రభుత్వ నిషేధిత గుట్కా ప్యాకెట్లు రవాణా చేస్తున్న సందర్భంగా ఆటో డ్రైవర్ పట్టుకొని విచారించగా ఆటో డ్రైవర్ ఎండి హబీబ్, తండ్రి మహ్మద్ జాంగిర్, మహబూబ్నగర్ కు చెందిన వ్యక్తి ఆటోలో గుట్కా ప్యాకెట్ల విలువ 6845/- రూపాయలు ఉందని అట్టి వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ వెంకటేష్ గౌడ్ తెలిపారు. సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ... నిషేధిత అంబర్ జర్ధ గుట్కా ప్యాకెట్లు ఎవరైనా నిల్వ ఉంచిన, రవాణా చేసిన, ప్రజలకు అమ్మిన అట్టి వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ప్రయాణికులు జాగ్రత్తలు పాటించాలి: షీ టీమ్ పోలీసులు




**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, ఏప్రిల్,08)**

జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు మద్దూరు బస్టాండ్లో ప్రయాణికులకు షీ టీమ్ పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రయాణికులు బస్సు ఎక్కే, దిగే సమయంలో తమ విలువైన వస్తువులు జాగ్రత్తగా ఉంచుకోవాలని సూచించారు.మహిళలను ఎవరైనా అసభ్యంగా తాకినా, వేధించినా వెంటనే షీ టీమ్ సెల్ నెంబర్ 8712670398 కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. అలాగే అపరిచితులు ఇచ్చే తినుబండారాలను తీసుకోరాదని, మాయ మాటలు చెప్పి విలువైన వస్తువులు తీసి బ్యాగులో పెట్టమని చెప్పినా నమ్మరాదని హెచ్చరించారు.ప్రయాణికులు తమ బంగారు ఆభరణాలు, నగదు, బ్యాగులు వంటి విలువైన వస్తువులను ఎల్లప్పుడూ జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా షీ టీమ్ పోలీస్ అధికారి చెన్నప్ప మాట్లాడుతూ.... ప్రజలు అప్రమత్తంగా ఉంటే నేరాలను చాలా వరకు నివారించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో షీ టీమ్ పోలీసులు కవిత, జ్యోతి, బాలరాజు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.


# సంక్షేమ వసతి గృహాలలో మెనూ అమలు చేయాలి

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, ఏప్రిల్,08)**

నారాయణపేట జిల్లాలోని సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు మెనూ ప్రకారం అల్పాహారం, భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సూచించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఎస్సీ, బాలుర, ఆనంద నిలయం( బాలికల) వసతి గృహాల ను తనిఖీ చేశారు. బాలుర వసతి గృహంలో మరుగు దొడ్లను, గదులను, డైనింగ్ హాల్, వసతి గృహ పై కప్పును పరిశీలించారు. వంటగదిలో సరుకుల నాణ్యతను చూశారు. అక్కడి మెనూ బోర్డును చూసి, మెనూ ప్రకారం టిఫిన్, స్నాక్స్, రాత్రి భోజనం ఇస్తున్నారా అని హాస్టల్ వార్డెన్ ను ప్రశ్నించారు.



ప్రభుత్వం కొత్తగా ప్రవేశ పెట్టిన మెనూ ను తప్పనిసరిగా అమలు చేయాలని ఆదేశించారు. వసతి గృహంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం సమీపంలో ఉన్న ఆనంద నిలయాని (బాలికల వసతి గృహం) కి వెళ్ళి పరిసరాలను చూశారు. వంటగదిలోకి వెళ్ళి వంట మనుషులతో మాట్లాడి మెనూ గురించి ఆరా తీశారు. రోజూ ఖచ్చితంగా మెనూ ప్రకారమే పిల్లలకు ఆహారం ఇవ్వాలని స్పష్టం చేశారు. అదనపు మరుగు దొడ్ల కోసం ప్రతిపాదనలు చేసి పంపాలని వార్డెన్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అబ్దుల్ ఖలీల్, తహసిల్దార్ అమరేంద్ర కృష్ణ, వార్డెన్ నిర్మలా పాల్గొన్నారు.



# రెయిన్బో స్కూల్ ఆధ్వర్యం లో ఘనంగా మార్కెట్ డే వేడుకలు......








**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, ఏప్రిల్, 08)**

నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలోని వైయస్ ఫంక్షన్ హాల్ లో రెయిన్బో కిడ్స్ స్కూల్లో నిర్వహించిన "మార్కెట్ డే అండర్ 18 మాక్ అసెంబ్లీ" కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కాంగ్రెస్ జిల్లా నాయకులు ఎస్.సూర్యమోహన్ రెడ్డి, సర్పంచ్ గుప చెన్నయ్య రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. అనంతరం దీపప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని కొనసాగించారు. స్కూల్ యాజమాన్యం ఎస్. సూర్యమోహన్ రెడ్డి గారిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బెల్లగొంది. వీరన్న, పట్టణ అధ్యక్షులు హరీష్ కుమార్, మండల యూత్ అధ్యక్షులు కాటెకొండ ఆంజనేయులు, 10వ వార్డు సభ్యులు పోలేమోని అశోక్, 1వ వార్డు సభ్యులు పెంటమీది రాజేశ్వరి రఘు, సీనియర్ నాయకులు పోలేమోని రామకృష్ణ, వెరీరామకృష్ణారెడ్డి, టైసన్ జంగిడి రవి, అంజప్ప, శేఖర్, రామకృష్ణ పలువురు ప్రముఖులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ కన్స్యూమర్స్ కో ఆపరేటివ్ సెంట్రల్ స్టోర్స్ సభ్యుల ఓటరు జాబితా సిద్ధం...

**అక్షర కలం నాగార్జునసాగర్ / నందికొండ**



నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ కన్స్యూమర్స్ ఆపరేటివ్ సెంట్రల్ స్టోర్స్ (సంఘమిత్ర స్టోర్స్) సభ్యులకు సంబంధించిన ఓటరు తుది జాబితా సిద్ధంగా ఉందని ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వెంకటయ్య ఒక ప్రకటనలో తెలిపారు. 31- 12- 2025 నాటికి అర్హులైన సభ్యుల యొక్క ఓటరు జాబితాను తయారుచేసి పెదవుర మండల రెవెన్యూ ఆఫీసు మరియు ఎంపీడీవో ఆఫీసు నందికొండ మున్సిపాలిటీ కార్యాలయము యందు, గ్రామ సచివాలయం రైట్ బ్యాంక్, మండల రెవెన్యూ ఆఫీసు మరియు ఎంపీడీవో ఆఫీసు మాచర్ల, సంఘమిత్ర కార్యాలయం హిల్ కాలనీ మరియు పైలాన్ కాలనీ నోటీసు బోర్డుల వద్ద సంఘ సభ్యుల పరిశీలనార్థం ఉంచినట్లుగా ఆయన తెలిపారు. ఇట్టి ఓటర్ల జాబితాను పరిశీలించి ఏమైనా అభ్యంతరాలు, ఆక్షేపణలు ఉన్నచో సంఘమిత్ర స్టోర్స్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కి తేదీ 9 -4 -2026 సాయంత్రం 5 గంటల లోపు లిఖితపూర్వకంగా సమర్పించాలని కోరారు. గడువు ముగిసిన తర్వాత ఎటువంటి అభ్యంతరాలు స్వీకరించబడవని ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ తెలిపారు.

# ఘనంగా శ్రీహర్ష డిగ్రీ కళాశాల వీడ్కోలు కార్యక్రమం

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 08:**




జిల్లాలోని వేంపల్లిలో గల మంచిర్యాల గార్డెన్ లో బుధవారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణానికి చెందిన శ్రీహర్ష డిగ్రీ కళాశాల తృతీయ సంవత్సరం విద్యార్థులకు పరీక్షలు ఇచ్చేటటువంటి వీడ్కోలు కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థిని విద్యార్థులు ఉల్లాసంగా, ఉత్సాహంగా కార్యక్రమంలో పాల్గొని, ఆటపాటలతో, సాంస్కృతిక కార్యక్రమాలతో వీక్షకులను అలరించారు. ఈ సందర్భంగా శ్రీహర్ష విద్యాసంస్థల చైర్మన్ పల్లె భూమేష్ మాట్లాడుతూ, కళాశాలకు చెందిన ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు స్నేహపూర్వకంగా తృతీయ సంవత్సరం విద్యార్థులకు ఇచ్చేటువంటి వీడ్కోలు పార్టీ ఎంతో సౌమ్యత, సంస్కారాన్ని పెంపొందిస్తుందని తెలిపారు. డిగ్రీ చివరి సంవత్సరం పూర్తి చేసుకోవడానికి సిద్ధంగా ఉన్నా విద్యార్థులు భవిష్యత్తులో ఇంకా మంచి విజయాలు సాధించి, గొప్పగా ఉండాలని ఆకాంక్షించారు. అతి త్వరలో చివరి సెమిస్టర్ పరీక్షలు ఉన్నందున విద్యార్థులందరూ కష్టపడి చదువుతూ వారు అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరు ఉత్తమ ఫలితాలు సాధించి, కళాశాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు జ్ఞాపికలు అందించి , ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు పోటు మనోహర్ రెడ్డి, తణుగుల శ్రావణ్, ప్రిన్సిపాల్ ఆరెల్లి అనిత, ప్రోగ్రాం కోఆర్డినేటర్ వి మానస, కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఒత్తిడిని అధిగమించేందుకు క్రీడలకు సమయం కేటాయించాలి.. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 08:**

వైద్య వృత్తి సవాళ్లతో కూడుకుందని, ఒత్తిడిని అధిగమించేందుకు క్రీడలకు కొంత సమయం కేటాయించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం జిల్లాలోని హాజీపూర్ మండలంలో గల ప్రభుత్వ వైద్య కళాశాలలో జిల్లా యువజన క్రీడా సేవల అధికారి హనుమంత రెడ్డి, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ సులేమాన్ లతో కలిసి వైద్య విద్యార్థుల కొరకు క్రీడా సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, వైద్య వృత్తిలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ఈ నేపథ్యంలో ఒత్తిడిని అధిగమించేందుకు ప్రతినిత్యం క్రీడలకు కొంత సమయం కేటాయించాలని తెలిపారు. ప్రభుత్వ వైద్య కళాశాల విద్యార్థుల కొరకు ప్రభుత్వం 3 బస్సులను ఏర్పాటు చేసిందని, వైద్య విద్యార్థుల క్షేత్ర పర్యటనలు, ప్రాథమిక, సామాజిక ఆసుపత్రుల సందర్శన, ఇంటర్న్ షిప్ కొరకు ఈ బస్సులు ఉపయోగపడతాయని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం 10 సంవత్సరాల నుంచి 15 సంవత్సరాల వరకు ఉపయోగంలో ఉంటాయని తెలిపారు. వైద్య విద్యార్థులు ప్రత్యేక విభాగాలలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ కొరకు వచ్చే విద్యా సంవత్సరం నుండి తరగతులు నిర్వహించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. వైద్య విద్యార్థులు క్రీడలు, చిత్రలేఖనం, సంగీతం ద్వారా తమ ఒత్తిడి నుండి ఉపశమనం పొందవచ్చని తెలిపారు. విద్యార్థుల ఆకాంక్ష మేరకు ప్రభుత్వం క్రీడా సామాగ్రిని కేటాయించిందని, విద్యార్థులు వైద్య విద్యతో పాటు క్రీడలు, ఇతర సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనాలని, విద్యపై మరింత ఏకాగ్రత పెంపొందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా వివేకవర్ధిని కళాశాల సిల్వర్ జూబ్లీ వేడుకలు

## అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

**మందమర్రి, ఏప్రిల్ 08 అక్షర కలం ప్రతినిధి:**

జిల్లాలోని ప్రముఖ విద్యాసంస్థ వివేకవర్ధిని డిగ్రీ అండ్ పీజీ కళాశాల 25వ వార్షికోత్సవ సిల్వర్ జూబ్లీ వేడుకలు ఆట పాటలతో, కేరింతల నడుమ ఆధ్యాంతం సందడిగా, ఘనంగా నిర్వహించారు. బుధవారం పట్టణంలోని సాయిమిత్ర గార్డెన్స్ లో నిర్వహించిన ఈ వేడుకలను కళాశాల ప్రిన్సిపాల్ ఆర్ శ్రీనివాస్ ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ, విద్యార్థులు స్నేహపూర్వక వాతావరణంలో మెలగాలని, విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యాలను ఎంపిక చేసుకొని, వాటిని సాధించడానికి నిరంతరం కృషి చేయాలని సూచించారు. మనస్సు పెట్టి చదువుతే సునాయాసంగా లక్ష్యాన్ని చేరుకోవచ్చని అన్నారు. అలాగే పోటీ ప్రపంచంలో విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించినప్పుడే చదివిన చదువుకు సార్ధకత ఉంటుందన్నారు. విద్యార్థుల లక్ష్య సాధనలో కళాశాల యాజమాన్యం నిరంతరం తోడ్పాటు అందిస్తుందని తెలిపారు. అనంతరం కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ చంద్రమోహన్ గౌడ్ ఉదారి మాట్లాడుతూ, చదువుతోనే మంచి భవిష్యత్ ఉంటుందని భావించి గత 25 సంవత్సరాల క్రితం స్వర్గీయ గొనె హన్మంతరావు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఉద్దేశ్యంతో స్థాపించబడిన విద్యా వ్యవస్థ, ఆయన ఆశయాలకు అనుగుణంగా ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను తమ కళాశాల అందిస్తుందని, విద్యార్థులు జాతీయ స్థాయిలో రాణించేవిధంగా ఉపాధ్యాయ బృందం తోడ్పాటు అందిస్తున్నామన్నారు. పట్టుదలతో చదివితే అద్భుత ఫలితాలు తమ సొంతం అవుతాయని, విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తూ సంస్కారవంతంగా పెద్దలపట్ల గౌరవం కలిగి లక్ష్యసాధన కోసం నిరంతరం శ్రమించాలని సూచించారు. జన్మనిచ్చిన తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగాలన్నారు. గంజాయి లాంటి చెడు అలవాట్లకు





అలవాటు పడి, బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. ప్రతి విద్యార్థి ఉజ్వల భవిష్యత్తుకు పునాది ఇంటర్మీడియట్, డిగ్రీ దశ అని, అధ్యాపకుల సూచనలు పాటిస్తూ, ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. యువత డ్రగ్స్ మహమ్మారికి దూరంగా ఉండి, తల్లిదండ్రుల కళలను సాకారం చేసే విధంగా ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని, వాటిని సాధించే దిశగా ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం వెంటనే పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్స్ ని విడుదల చేసి, బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు చదువుకు దూరం కాకుండా ఉండే విధంగా చూడాలన్నారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలు వీక్షకులను విశేషంగా అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు షరీనా, చైతన్య, శ్రీలేఖ, వంశీ, సతీష్, శ్రీనివాస్, పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధే ప్రధాన ధ్యేయం

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 08:**

మంచిర్యాల నగరపాలక సంస్థ అభివృద్ధే ప్రధాన ధ్యేయమని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్నీ మధుకర్ తెలిపారు. మంచిర్యాల శుభ్రత, ప్రతి ఒక్కరి ఆరోగ్య భద్రత కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆయన, కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సల్ల రమ్య మహేష్ లతో కలిసి కార్పొరేషన్ పరిధిలోని 34వ డివిజన్ లో చేపట్టిన స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మేయర్ దర్నీ మధుకర్ మాట్లాడుతూ, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లో ప్రతిష్టాత్మక చేపట్టిన ఈ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని వినియోగించుకుని, డివిజన్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకోవాలని అధికారులకు, నాయకులకు సూచించారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధే ధ్యేయంగా పనులు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో 34వ డివిజన్ కార్పొరేటర్ అగ్గు సాగర్, 33వ డివిజన్ కార్పొరేటర్ ఎంబడి కుమారస్వామి, 26వ డివిజన్ కార్పొరేటర్ ఇరగదుండ్ల రవి, 30వ డివిజన్ కార్పొరేటర్ కర్రె శ్రీనివాస్, డివిజన్ సీనియర్ నాయకులు,



మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్ అధికారి, సింగరేణి అధికారులు, కార్మికులు, సింగరేణి సివిల్ సప్లై సిబ్బంది, మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలు బాధితుల ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం....





## - ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి....

## - మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతి మాసింగ్..

**మెదక్ /కొల్చారం ఏప్రిల్08(అక్షర కలం):-**

గర్భిణీ స్త్రీలు మరియు బాలింతల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తూ సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని సద్వినియోగం చేసుకోవాలి కలెక్టర్ ప్రతి మాసింగ్ పిలుపునిచ్చారు.ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా కలెక్టరేట్ కార్యాలయంలో సురక్షిత మాతృత్వ దినోత్సవం నిర్వహణప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా సురక్షిత మాతృత్వ దినోత్సవాన్ని పురస్కరించుకుని వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మెదక్ కలెక్టరేట్



ప్రజావాణి హాల్లో నిర్వహించిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్ డి ఎం ఏ సూపర్డెంట్ సునీత,డిసిహెచ్ఎస్ శివదయాల్ హెల్త్ డిపార్ట్మెంట్ సీ ప్రొఫెసర్ నియర్ గైకాలజిస్ట్ రాజేశ్వరి, ప్రియ దర్శిని డాక్టర్ సృజన , డి. డబ్ల్యు. ఓ హేమ భార్గవి జడ్పి సీఈఓ ఎల్లయ్య, డి ఎఫ్ ఓ జో.జి తో కలసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, డిసిహెచ్ఎస్ శివ దయాల్.,ప్రొఫెసర్స్ తల్లి ప్రాముఖ్యతపై మాట్లాడి, తల్లి మరియు శిశువు ఆరోగ్యంగా ఉండాలంటే తీసుకోవలసిన జాగ్రత్తలు, పోషకాహారం, సమయానుకూల వైద్య పరీక్షలు, సురక్షిత ప్రసవంపై వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తల్లి ఆరోగ్యంగా ఉంటేనే బిడ్డ ఆరోగ్యంగా ఉంటాడని, దాంతో ఆరోగ్యవంతమైన కుటుంబం, సమాజం నిర్మాణం సాధ్యమవుతుందని అన్నారు. వివాహానికి ముందు, తర్వాత, గర్భధారణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అవసరమైన వైద్య పరీక్షలపై అవగాహన కల్పించడం సేఫ్ మదర్ డే ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న హెల్త్ వీక్ ద్వారా ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, వైద్యులు గ్రామీణ స్థాయిలో ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించాలని సూచించారు.ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో ఈ కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.సేఫ్ మదర్ డే కార్యక్రమం ద్వారా గర్భధారణకు ముందు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చేయించు కోవాల్సిన వైద్య పరీక్షలపై అవగాహన పెంపొందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరేష్ డిప్యూటీ డిఎంహెచ్వోలు., పోగ్రామ్ అధికారులు ,వైద్యాధికారులు,ఏ.ఎన్.యం.లు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు ప్రైవేట్ మరియు ప్రభుత్వ ప్రసూతి వైద్య నిపుణులు తదితరులు పాల్గొన్నారు

# నకిలీ విత్తనాల నియంత్రణపై కఠిన చర్యలు.. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 08:**

నకిలీ విత్తనాలను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశం మందిరంలో డిసిపి ఎ భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, మంచిర్యాల, బెల్లంపల్లి, జైపూర్ ఎసిపిలు ప్రకాష్, కిరణ్ కుమార్, వెంకటేశ్వర్లు లతో కలిసి వ్యవసాయ, రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారులతో నకిలీ పత్తి విత్తనాలను అరికట్టడంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జిల్లాలో నకిలీ విత్తనాలను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. నకిలీ పత్తి విత్తనాల వినియోగం వలన కలిగే నష్టాలను రైతులకు అవగాహన కల్పించడంతో పాటు నకిలీ పత్తి విత్తనాలను సరఫరా చేసే దళారులు, విక్రయదారులపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి మండలానికి పోలీసు, రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులతో టాస్క్ ఫోర్స్ టీంను ఏర్పాటు చేయడం జరుగుతుందని, వారు సమన్వయంతో నకిలీ విత్తనాల సరఫరా చేసే దళారులపై చర్యలు తీసుకోవడంతో పాటు రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, లైసెన్స్ కలిగిన విత్తన డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేసేలా రైతులకు వివరించాలని తెలిపారు. గ్రామాలలో దళారులు ఎవరైనా విడిగా పత్తి విత్తనాలు విక్రయించినట్లయితే పోలీస్ సిబ్బందికి సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. నకిలీ, నిషేధిత పత్తి విత్తనాల వినియోగం కారణంగా పెరిగే కలుపు తొలగించేందుకు గ్లైపోసిట్ మందు పిచికారి చేయడంతో భూసారం దెబ్బతింటుందని, క్యాన్సర్ వ్యాధి వచ్చే ప్రమాదం ఉందని తెలిపారు. పోలీసు, రెవెన్యూ, వ్యవసాయ శాఖల సిబ్బంది విస్తృతస్థాయి తనిఖీలు నిర్వహించాలని, జిల్లా సరిహద్దు ప్రాంతాలలో చెక్ పోస్ట్ ల వద్ద తనిఖీలు చేపట్టాలని తెలిపారు. రైతులు ప్రభుత్వ అనుమతి గల విత్తనాలు మాత్రమే వినియోగించాలని తెలిపారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు వేదికల వద్ద నకిలీ విత్తనాలు వాడకం వలన రైతులకు, పర్యావరణానికి కలిగే నష్టాలను వివరించాలని తెలిపారు. లైసెన్సు లేని దుకాణాల ద్వారా విక్రయించే ఏ విత్తనమైన నకిలీ విత్తనంగానే పరిగణించబడుతుందని, రైతులు లైసెన్సు గల షాపుల ద్వారానే విత్తనాలు కొనుగోలు చేయాలని, సంబంధిత షాపుల వద్ద నుండి రసీదులు తీసుకోవాలని తెలిపారు. డిసిపి మాట్లాడుతూ, గత సంవత్సరము జిల్లాలో 17 కేసులు నమోదు చేసి 54 మందిని అరెస్టు చేయడం జరిగిందని, సుమారుగా 14 క్వింటాళ్ల నకిలీ విత్తనాలను సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. విత్తనం నాటే సమయానికి ముందే పోలీస్, రెవెన్యూ, వ్యవసాయ శాఖల సమన్వయంతో కార్యాచరణ ప్రారంభించి నకిలీ విత్తనాలను అరికట్టడంపై విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్లు, ఏడిఏలు, ఎస్ఐలు, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక చర్యలు

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 08:**

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో డిసిపి ఎ భాస్కర్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ లతో కలిసి పోలీస్, రవాణా, జాతీయ రహదారులు, రోడ్లు భవనాలు, ఆర్టిసి, విద్యుత్, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులతో రోడ్డు ప్రమాదాల నివారణపై రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు పటిష్టంగా అమలు చేయాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని రోడ్లపై చెత్త, ఆటంకాలను వెంటనే తొలగించాలని, ట్రాఫిక్ పోలీసు విభాగం రోడ్లపై అనధికార వాహన నిలుపుదల, నిబంధనల ఉల్లంఘన పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. రోడ్లపై తక్కువ ఎత్తు గల బీమ్‌లు, తక్కువ విజిబిలిటీ ఉన్న చోట్ల లైటింగ్ ఏర్పాటు చేయాలని, జాతీయ రహదారులపై రంబుల్ స్ట్రిప్స్, లైటింగ్, జాగ్రత్త సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. రోడ్లపై అదుపు తప్పిన, ఓవర్ లోడెడ్ వాహనాలు, పరిమితికి మించి వేగంగా వెళ్లే వాహనాలపై చర్యలు




తీసుకోవాలని, ట్రాఫిక్ పోలీసు అధికారులు ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరి చేయడంలో కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. మున్సిపల్ కమిషనర్లు తమ పరిధిలో రోడ్డు భద్రతకు అవసరమైన చర్యలు చేపట్టాలని, గ్రామీణ ప్రాంతాలలో అంతర్గత రహదారులలో తగిన జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని, రహదారులపై కేజ్ వీల్స్, ట్రాక్టర్ కేజ్ వీల్స్ వినియోగాన్ని నిలిపివేసేందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, జిల్లా వ్యాప్తంగా వేగ పరిమితి బోర్డులు, హెచ్చరిక బోర్డులు, జాగ్రత్త సూచికలు ఏర్పాటు చేయాలని తెలిపారు. కూరగాయల వ్యాపారులు రహదారులపై విక్రయాలు చేయకుండా ప్రత్యేక మార్కెట్ స్థలాన్ని గుర్తించి తగు ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. రహదారులపై వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు ఏర్పాట్లు చేయాలని, ప్రతి మండల, గ్రామాల పరిధిలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో పట్టుబడిన వారి లైసెన్సులు రద్దు చేయాలని, వారి వివరాలు, పరిమితికి మించి లోడింగ్ చేసి తనిఖీలలో పట్టుబడిన వాహనాల వివరాలను మీడియా ద్వారా ప్రజలకు తెలియజేయాలని తెలిపారు. రహదారులపై సంచరించే పశు వులను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గోశాలకు తరలించాలని తెలిపారు. అంతర్గత రహదారులలో కల్వర్టుల దగ్గర సూచికలు ఏర్పాటు చేయాలని, గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో కుక్కల బెడదను నివారించడానికి తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఓవర్ లోడింగ్, మితిమీరిన వేగం, డ్రంక్ అండ్ డ్రైవింగ్, రాంగ్ సైడ్ డ్రైవింగ్ లపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. డిసిపి మాట్లాడుతూ, జిల్లాలో హాట్ స్పాట్ లను గుర్తించడం జరిగిందని, నగర పరిధిలో వాహనాల వేగ నియంత్రణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రహదారి ప్రమాదాలు, మరణాలు తగ్గించేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# భద్రగిరి మార్ట్ ను సందర్శించినఐటిడిఎ సహాయ ప్రాజెక్టు అధికారి డేవిడ్ రాజ్,



**అక్షర కలం / భద్రాచలం**

ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ ప్రత్యేక శ్రద్ధతో గిరిజనులకు ఆర్థికంగా చేయూత అందించడానికి నూతనంగా ప్రారంభించిన భద్రగిరి మార్ట్ కు వివిధ ఆర్గానిక్ నిత్యవసర సరుకులు కొనుగోలు చేయడానికి వచ్చే వినియోగదారులకు ఆ సరుకులకు సంబంధించిన వివరాలు మరియు ఉపయోగాలు తెలియజేసి కొనుగోలు చేసేలా చూడవలసిన బాధ్యత భద్రగిరి మార్ట్ లో పనిచేయుచున్న మేనేజర్ మరియు సిబ్బందిపై ఉందని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ అన్నారు.బుధవారం నాడు ఉదయం ఐ టి డి ఏ యూనిట్ అధికారులతో కలిసి భద్రగిరి మార్ట్ ను సందర్శించి మార్ట్ లో ఉన్న నిత్యవసర సరుకుల వివరాలు మరియు నిత్యవసర సరుకుల స్టాక్ ఎంట్రీ, వివిధ రకాల నిత్యవసర సరుకుల అమ్మకాలు జరిపిన పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు ఆర్గానిక్ మరియు సేంద్రియ పంటల ద్వారా గిరిజన రైతులు సరఫరా చేసే వ్యవసాయ ఉత్పత్తులు మరియు ఎస్ హెచ్ జి, సూక్ష్మ చిన్న తరహా పరిశ్రమలు నడుపుకుంటున్న గిరిజన మహిళలు సరఫరా చేసే నిత్యవసర సరుకులు మన్నికైనవి మాత్రమేతీసుకొనివినియోగదారులకు అందించాలని, భద్రగిరి మార్ట్ కు వ్యవసాయ ఉత్పత్తులు మరియు ఇతర నిత్యవసర సరుకులు ఆర్డర్ ను బట్టి సంబంధిత యజమానులు వారికి సంబంధించిన నిత్యవసర సరుకులు సరఫరా చేయగానే వెంటనే నాణ్యతను పరిశీలించి స్టాక్ ఎంట్రీ చేసి డిజైన్ గా ప్యాకింగ్ చేసిన తర్వాత వినియోగదారులకు అందుబాటులో ఉంచాలని అన్నారు. వినియోగదారులకు అందించే నిత్యవసర సరుకులు ఎం ఆర్ పిరేటుప్రకారమేవిక్రయించాలని, భద్రగిరి మార్ట్ లో పనిచేసే సిబ్బంది వినియోగదారులు ఇంకా ఏమైనా కొత్తగా ఆర్గానిక్ మరియు న్యూట్రిషన్కు సంబంధించిన నిత్యవసర సరుకులు కావాలనిఅడిగితేవాటికిసంబంధించినవివరాలుతెలుసుకొనిసంబంధితఅ ధికారులకుతెలియజేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన అధికారి ఉదయ్ కుమార్,ఏపీవో పవర్ వేణు,జేడీఎం హరికృష్ణ,జిసిసి మేనేజర్ జయరాజ్,ఐటీడీఏ మేనేజర్ ఆదినారాయణ,భద్రగిరి మార్ట్ మేనేజర్ భార్గవి,సిబ్బంది శ్రీనివాస్,సాయి చంద్,కార్తీక్,ఝాన్సీ లక్ష్మి,నవ్య,భవ్య,భూదేవితదితరులు పాల్గొన్నారు.

# 2 లక్షలు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ సీఐ, ఎస్సై



**అక్షర కలం/ ప్రత్యేక ప్రతినిధి:**

నకిలీ పాస్ పోర్ట్ కేసులో రంగారెడ్డి జిల్లా శంషాబాద్ ఔట్ పోస్ట్ పోలీస్ స్టేషన్ సిఐ సంపతి కనకయ్య, ఎస్సై సిద్దేశ్వర్, రూ" రెండు లక్షలు లంచం తీసుకుం టూ ఏసీబీ అధికారులకు మంగళవారం సాయంత్రం రెడ్ హండ్రెడ్ గా పట్టుబడ్డా రు. ఈ దాడులు మంగళ వారం సాయంత్రం ప్రారంభ మై అర్ధరాత్రి వరకు కొనసాగాయి, రంగారెడ్డి జిల్లా ఏసీబీ డీఎస్పి ఆనంద్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం కేరళకు చెందిన ఒక వ్యక్తి ఫేక్ ఎడ్యుకేషన్ సర్టిఫికెట్ తో ప్రయాణించేందుకు ప్రయత్నిస్తూ ఇటీవల పట్టు పడ్డాడు శంషాబాద్ ఔట్ పోస్ట్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయింది, అతడి పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు. కొద్దిరోజుల తర్వాత జైలు నుంచి అతడు రిలీజ్ అయ్యాడు, నేపథ్యంలో అతడు ప్రతి వారం పోలీస్ స్టేషన్కు హాజరవుతున్నాడు ఈ కేసులో ఛార్జ్ సీట్ ధాఖలు చేయడానికి సర్కిల్ ఇన్స్పెక్టర్ కనుకయ్య ఎస్సై సిద్ధేశ్వర్,తో కలిసి బాధితుడి నుంచి 15 లక్షల లంచం డిమాండ్ చేసినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. మొదట 5 లక్షలు ఇచ్చేందుకు ఒప్పందం కుదిరింది,మొదట విడుతగా రెండు లక్షలు ఇస్తానని చెప్పి బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్ర యించాడు. మంగళవారం సాయంత్రం ఔట్ పోస్టు స్టేషన్లో బాధితుడి నుండి రెండు లక్షల రూపాయలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ డీఎస్పి ఆనంద్ కుమార్, ఆధ్వర్యంలో లంచగొండి పోలీస్ అధికా రులను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.

# పైలట్ శిక్షణ విద్యార్థినిపై అత్యాచారం!

**అక్షం కలం/ బేగంపేట:**

హైదరాబాద్ బేగంపేట లోని 'ఏవికన్స్ పైలెట్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్'లో పైలెట్ కోర్సు అభ్యసిస్తున్న ఒక యువతిపై అదే సంస్థలో ఇన్స్ట్రక్టర్గా విధులు నిర్వహిస్తున్న నసిముద్దీన్ లైంగిక దాడికి పాల్పడ్డాడు. జనవరి 2025 నుంచి శిక్షణ ఇస్తాననే సాకుతో ఆమెపై పలుమార్లు అత్యాచారం చేయడమే కాకుండా, ఆ దృశ్యాలను ఫోటోలు, వీడియోలు తీసి బ్లాక్‌మెయిల్‌కు దిగాడు. బాధితురాలు ధైర్యం చేసి బేగంపేట పోలీసులను ఆశ్రయించడంతో ఈ అరాచకం బయటపడింది. కేరళ రాష్ట్రానికి చెందిన నసిముద్దీన్‌కు దమ్మాయిగూడకు చెందిన మరో ఇన్‌స్ట్రక్టర్ సల్మాన్ కూడా సహకరించినట్లు బాధితురాలు తన ఫిర్యాదులో పేర్కొంది. ఈ సమాచారం అందుకున్న పోలీసులు తక్షణమే స్పందించి ప్రధాన నిందితుడు నసిముద్దీన్‌ను అదుపులోకి తీసుకున్నా రు. ఒకే సంస్థలో పనిచేస్తూ విద్యార్థినికి అండగా ఉండవలసిన వీరు క్రూరంగా వ్యవహరించి ఆమె జీవితంతో ఆడుకున్నారు. నరరూప రాక్షసులు.



# బాల్య వివాహాల నివారణపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి

## చైర్‌పర్సన్ సీతా దయాకర్ రెడ్డి






**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (౧+ూజూజ=) చైర్‌పర్సన్ శ్రీమతి సీతా దయాకర్ రెడ్డి గారు మరియు కమిటీ సభ్యులు ఖమ్మం జిల్లాను సందర్శించారు.ఈ సందర్భంగా రఘునాధపాలెం మండలంలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధ్యాయులు, ఆంగన్‌వాడీ టీచర్లు మరియు ఇతర శాఖల అధికారులతో సమీక్ష సమావేశం జిల్లా సంక్షేమాధికారి శ్రీమతి వేల్పుల విజేత అధ్యక్షుతన నిర్వహించారు.సమావేశంలో బాలల హక్కుల పరిరక్షణ, బాల్య వివాహాల నివారణ, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, పిల్లల విద్య హక్కు వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. గ్రామ స్థాయిలో గ్రామ బాలల పరిరక్షణ కమిటీలు (ఎజూజం) మరింత చురుకుగా పనిచేసి, బాలల సమస్యలను గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా సంక్షేమాధికారి శ్రీమతి వేల్పుల విజేత మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ గారి ఆధ్వర్యంలో బాల్య వివాహాల నివారణకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. త్వరలోనే రఘునాధపాలెం మండలాన్ని బాల్య వివాహ రహిత మండలంగా అభివృద్ధి చేస్తామని వెల్లడించారు.దీనికి స్పందించిన సర్పంచులు కూడా తమ సంఘీభావాన్ని వ్యక్తం చేస్తూ, గ్రామ స్థాయిలో బాల్య వివాహాలను పూర్తిగా అరికట్టేందుకు కట్టుబడి పనిచేస్తామని హామీ ఇచ్చారు.జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు మాట్లాడుతూ జిల్లా లోని సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులను పటిష్టం గా బాలల రక్షణ కోసం పనిచేసేలా, బాలల హక్కులను తెలియచేసేలా ప్రణాళికా బద్ధం గా ముందుకు తీసుకెళ్తామని తెలియచేసారు..జిల్లా ఆరోగ్య శాఖ అధికారి శ్రీ రామారావు మాట్లాడుతూ పోలియో రహిత జిల్లా గా ఖమ్మం జిల్లా ఉందని, ఆరోగ్యమైన బాలలను తయారు చేయడం లో మా వైద్య ఆరోగ్య శాఖ పని చేస్తుందని తెలియ చేశారు బాలల హక్కుల కమిటీ మెంబెర్ శ్రీమతి చందన మాట్లాడుతూ బాల్య వివాహలను అరికట్టాలని దాని కొరకు ప్రతి సర్పంచ్ దగ్గర బడికి వెళ్లే పిల్లలు ఎంతమంది... బడికి వెళ్ళని పిల్లలు ఎంతమంది, స్కూల్ మానివేసిన పిల్లలు ఎంతమంది అనే లెక్క తప్పకుండా ఉండాలని దాని ఆధారం గా బాలల పరిరక్షణ ప్రణాళికలు తయారుచేయాలనీ తెలియచేసారు..మరొక సభ్యురాలు సరిత మాట్లాడుతూ తల్లిదండ్రులు, టీచర్స్ ఎంత ముఖ్య భూమిక పోషిస్తారో, గ్రామ పెద్దలు గా సర్పంచులు కూడా పిల్లల పరిరక్షణ బాధ్యత తీసుకోవాలని కోరారు జిల్లాలోని ఎజూజలు సమర్థవంతంగా పనిచేస్తున్నందుకు చైర్‌పర్సన్ గారు సంతృప్తి వ్యక్తం చేసి, జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు.

# పాఠశాలలో విద్యా ప్రమాణాల పెంపుపై ప్రత్యేక దృష్టి....

**- సోషల్ సబ్జెక్టుపై పదవ తరగతి విద్యార్థులకు కలెక్టర్ విద్యా బోధన...**

**- పాఠ్యాంశాలపై విద్యార్థులచే చదివించి, సామర్థ్యాల పెంపు....**

**- అత్యంత పారదర్శకంగా రేషన్ షాపుల నిర్వహణ కలెక్టర్....**

**- రామాయంపేటలో విస్తృతంగా పర్యటించిన కలెక్టర్.....**

**- కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, దామరచెరువు రేషన్ షాపును పరిశీలించిన....- జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్.....**

**మెదక్ /కొల్చారం ఏప్రిల్08(అక్షరకలం):-**

పాఠశాలలో విద్యా ప్రమాణాల పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలని , రేషన్ షాపులు నిర్వహణ అత్యంత పారదర్శకంగా . నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు.బుధవారం, జిల్లాలోని రామాయంపేట గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని దామరచెరువు గ్రామంలో రేషన్ షాపును జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ సందర్శించి, ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు.ముందుగా కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో అందిస్తోన్న మౌలిక





వసతులు, బోధన విధానం, ఉపాధ్యాయుల హాజరు, తదితర అంశాలపై సమగ్రంగా పరిశీలించారు.మధ్యాహ్న భోజన పథకం సక్రమంగా అమలు అవుతుందో.. లేదో.. పర్యవేక్షించారు. మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా? అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే భోజన శాలను పరిశీలించి, ఆహారం నాణ్యత, వంటశాల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. ప్రధానంగా గుడ్ల నాణ్యతను పరీక్షించి, వంట సామాగ్రి, సరుకులు, బియ్యం తదితరాలను తనిఖీ చేసి, గడువు తేదీలను సరిచూసుకోవాలన్నారు.పాఠశాల పరిసరాలు, తాగునీరు, మరుగుదొడ్లు, మూత్రశాలలు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలన్నారు. అదే విధంగా ప్రతి తరగతి గదిని సందర్శించి, విద్యార్థులకు బోధన చేశారు. ఈనెల 12వ తారీకు పదవ తరగతి సోషల్ ఎగ్జామ్ ఉన్న కారణంగా సోషల్ సబ్జెక్టు పై అక్షాంశాలు ,రేఖాంశాలు నిశితంగా విద్యార్థులకు అర్థమయ్యే విధంగా సులభ విధానాల ద్వారా కలెక్టర్ బోధించారు.అలాగే విద్యార్థులలో పాఠ్యాంశాలపై అవగాహన పెంచే విధంగా ఉపాధ్యాయులు బోధన చేయాలని సూచించారు. ముఖ్యంగా సోషల్ సబ్జెక్టు పై విద్యార్థులు బోర్డు మీద ఉదాహరణలతో బోధించాలన్నారు.విద్యార్థులతో ప్రత్యక్షంగా కలెక్టర్ మాట్లాడి, పాఠ్యాంశాలను చదివించి, అందులోని ప్రశ్నలు అడుగుతూ, వారి బోధన సామర్థ్యాలను పరీక్షించారు. ఈ మేరకు చదువుపై ఆసక్తి పెంచుకునేలాప్రోత్సహించారు.అంతేకాకుండా పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడి, పరీక్షల సమయంలో సరైన ఆహారం తీసుకోవాలని, కంటినిండా నిద్ర పోవాలని, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. పట్టుదలతో కష్టపడి చదివి ఉత్తమ మార్కులతో ఉత్తీర్ణత సాధించాలనిఆకాంక్షించారు.రేషన్ షాపును పరిశీలించి స్టాక్ వివరాలు, లబ్ధిదారులకు మూడు నెలల రేషన్ సక్రమంగా అందుతుందా లేదా అనే విషయాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రేషన్ కార్డులు కలిగిన రబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ పారదర్శకంగా జరుగుతుందని ఎటు వంటి సమస్యలకు తావు లేకుండా పౌరసరఫరాల శాఖ అధికారులు నిత్యం పర్యవేక్షణ చేస్తున్నారన్నారు. ఈ పరిశీలనలో రామాయంపేట తాసిల్దార్ రజని , కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# హ్యాండ్లూమ్, టెక్స్టైల్ టెక్నాలజీ డిప్లమా కోర్స్ కు దరఖాస్తుల ఆహ్వానం....

**- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్...**

**మెదక్/ కొల్చారం ఏప్రిల్ 08(అక్షర కలం):-**

హ్యాండ్లూమ్ టెక్స్టైల్ టెక్నాలజీ కోర్స్ కోసం సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీ నాంపల్లి హైదరాబాదులో ఉన్న, కొండా లక్ష్మణ్ బాపూజీ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ నుంచి దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కోర్సు కు పదవ తరగతి అర్హతతో, మొదటి సంవత్సరం డిప్లమా 2026 27 సంవత్సరానికి గాను,60 సీట్లు అందుబాటులో ఉన్నాయని ఆసక్తి ,అర్హత గలవారు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాల కోసం వెబ్సైటు : క్లాభిహాట్ .తెలంగాణ .గవర్నమెంట్ .ఇన్ నందు సంప్రదించాలన్నారు.



# గర్భిణులు ప్రభుత్వ ఆసుపత్రిలోనే వైద్యం పొందాలి - జిల్లా కలెక్టర్ హైమావతి

అక్షర కలం సిద్దిపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 8 : జిల్లాలోని అన్ని ప్రభుత్వ మాతా–శిశు ఆరోగ్య కేంద్రాల్లో గర్భిణి మహిళలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, గర్భిణులు తప్పనిసరిగా ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే వైద్యం పొందాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి హైమావతి సూచించారు. బుధవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక -- 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా జిల్లా కేంద్రంలోని జనరల్ ఆసుపత్రిలో నిర్వహించిన సేఫ్ మదర్ డే కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఏప్రిల్ 6 నుండి 11 వరకు హెల్త్ వీక్‌గా నిర్వహిస్తూ రోజువారీ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గర్భధారణ ప్రారంభం నుంచి శిశువు జననం వరకు తల్లి–శిశువుల ఆరోగ్యాన్ని కాపాడడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. గర్భిణులు వైద్యుల సూచనలు పాటిస్తూ పౌష్టికాహారం తీసుకోవడం, మానసిక ప్రశాంతతను కాపాడుకోవడం చాలా ముఖ్యమని తెలిపారు. గర్భధారణ నిర్ధారణ అయిన వెంటనే సమీప ఆరోగ్య కేంద్రానికి సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని సదుపాయాలు ఉన్నాయని, 7వ, 8వ, 9వ నెలల్లో తప్పనిసరిగా పరీక్షలు చేయించుకుని, ప్రసవం కూడా ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే చేయించుకోవాలని సూచించారు.



## దానవాయిగూడెంలో ఇందిరమ్మ చీరల పంపిణీ

### రేషన్ కార్డు ఉన్న లబ్ధిదారులకు అందజేసిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి – "చల్లా కృష్ణ "

అక్షర కలం/ దానవాయిగూడెం:



పాలేరు: రాష్ట్ర ప్రభుత్వం మంజురుచేసిన ఇందిరమ్మ చీరలను ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి బుధవారం దానవాయిగూడెంలో రేషన్ కార్డులు ఉన్న లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా..రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుశీబూరు దయాకర్ రెడ్డి తో కలిసి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అధిక ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు, ఇతర సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరేలా చూస్తోశీదని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడు కొండల్ జన్మదినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ చైర్మన్ హరినాధ బాబు, కార్పొరేటర్ లలితారాణి, చల్లా కృష్ణ, జంగం భాస్కర్, కృష్ణ గౌడ్, భట్టపోతుల కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజుకు "అక్షర కానుక"ను బహుకరించిన ప్రముఖ గాయకుడు మధు

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:




బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రకు స్వగ్రామం మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి వాస్తవ్యుడు,ప్రముఖ గాయకుడు,చిరకాల అభిమాని ఓరుగంటి మధు (ఇనుగుర్తి)"అక్షర కానుక"ను బహుకరించారు.సుప్రసిద్ధ గాయకురాలు అరుణోదయ విమలక్క,సౌండ్ ఇంజనీర్ రవితో పాటు ఎంపీ రవిచంద్రను శుక్రవారం కలిసి ఈ "అక్షర కానుక"ను బహుకరించారు.వద్దిరాజు రవిచంద్ర (ఝుఎఎఱతీఝయబ =ఝజఱఎష్ట్రుఅనతీఝ–ఎ=జ)పేరులో ఉన్న అర్థాన్ని,ఆయన వ్యక్తిత్వాన్ని, గొప్పతనాన్ని వివరిస్తూ ఈ "అక్షర కానుక"ను ఫోటోతో పాటు ఫ్రేం కట్టించి విమలక్క ద్వారా మధు అందజేశారు.అలాగే,మధు త్వరలో ఎంపీ రవిచంద్ర ఆశీస్సులతో వీఆర్సీ (ఎ=జ)పేరుతో హన్మకొండ సుబేదారిలో తాను నెలకొల్పనున్న రికార్డింగ్ స్టూడియో,డీజే సౌండ్స్ బ్రోచర్ ను ఆయన చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు.ఈ సందర్భంగా మధును ఎంపీ వద్దిరాజు అభినందించి తన ఆశీస్సులు అందజేశారు.

## నంబర్ ప్లేట్ లేకుండా రోడ్లపై తిరుగుతున్న వాహనాలపై స్పెషల్ డ్రైవ్: ట్రాఫిక్ ఇన్స్పెక్టర్

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:





ద్విచక్ర వాహనాలకు నంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే చట్ట ప్రకారం చర్యలు తప్పవని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ తెలిపారు. నగరంలో సరైన నంబర్ ప్లేట్ లేని ద్విచక్ర వాహనాలపై ట్రాఫిక్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ ద్వారా ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. చైన్ స్నాచింగ్ వంటి నేరాలు పాల్పడి తప్పించుకునేందుకు నంబర్ ప్లేట్ లేకుండా తిరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు పర్యవేక్షణలో ముమ్మర తనిఖీ చెప్పటారు. సరైన నెంబర్ ప్లేట్ లేని ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ వద్ద వాహనదారులకు 14 వేల రూపాయలు, రాంగ్/ అపోజిట్ డ్రైవింగ్ చేస్తున్న వాహనాలకు 17 వందల రూపాయలు వరకు జరిమానా విధించి, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించి, సరైన నెంబర్ ప్లేట్లు తెచ్చుకొని అమర్చిన వాహనాలకు వెసులుబాటు కల్పించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం నిర్లక్ష్యంగా రోడ్లపై వాహనాలు నిలపడం ద్వారానే జరుగుతున్నాయని, అదేవిదంగా మైనర్ పిల్లలకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వరాదని, రోడ్లపై తిరిగే వాహనాలకు తప్పనిసరిగా అన్ని ధ్రువీకరణ పత్రాలు ఉండాలని, ప్రతీ వాహనదారుడు హెల్మెట్ ధరించాలని సూచించారు. పెండింగ్ ఛానళ్లు చెల్లించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ పోలీసులు తీసుకుంటున్న ట్రాఫిక్ నిబంధనలకు ప్రజలు సహకరించాలని కోరారు.

## కోయఇలవేల్పులచరిత్రపుస్తకావిష్కరణ

### హాజరుకానున్న రాష్ట్ర మంత్రి సీతక్క,

అక్షర కలం / భద్రాచలం

భద్రాచలం ఐటీడీఏ ప్రాంగణంలోని గిరిజన భవన్ లో ఏప్రిల్ పదోవ తేదీన (శుక్రవారం) ఆదివాసీ సాంస్కృతికఆత్మీయసమ్మేళ నం,కోయఇలవేల్పులచరి తపుస్తకావిష్కరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆదివాసీ సంఘాల ఐక్యవేదిక ఒక ప్రకటనలో తెలిపింది.ఈ వేడుకకు రాష్ట్రపంచాయతీరాజ్,గ్రామీ ణఅభివృద్ధి,గ్రామీ ణనీటిసరఫరా,స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు ధనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగాహాజరుకానున్నాం




నివెల్లడించారు.వీరితోపాటు పలువురుశా సనసభ్యులు, కార్పొరేషన్ చైర్మన్లు,జిల్లాఉ న్నతాధికారులు, ఆదివాసీ సంఘాల ప్రతినిధులు,ఆదివాసి పెద్దలుతదితరులుపాల గ్గొంటున్నందునఆదివాసిగిరిజన సంఘాలప్రతినిధులుమరియుప్రజ లుఅత్యధికసంఖ్యలో హాజరైకార్యక్రమాన్నివిజయవంతం చేయగలరని కోరుతున్నారు.

# నిర్ణీత షెడ్యూల్ ప్రకారం యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు పూర్తి చేయాలి...



జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



### అత్యాధునిక వసతులతో పోనేకల్లు లో యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణం


### చదువుతో పాటు క్రీడలను ప్రోత్సహించేలా విద్యార్థులకు అవసరమైన సదుపాయాల కల్పన

### పాలేరు నియోజకవర్గం ఖమ్మం రూరల్ మండలం పోనేకల్ లో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణాన్ని ప్రభుత్వం చేపట్టిందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.బుధవారం పాలేరు నియోజకవర్గంలో జిల్లా కలెక్టర్ పర్యటించారు. ఖమ్మం రూరల్ మండలం పోనేకల్ లో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. నిర్మాణ ప్రాంతాలను తిరుగుతూ పనుల నాణ్యతను, క్షేత్రస్థాయిలో భవనాల నమునా మ్యాప్ లను పరిశీలించి అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. యంగ్ ఇండియా సమీకృత గురుకులాల వద్ద లింక్, అంతర్గత రోడ్డు, విద్యుత్ సరఫరా ఇబ్బంది రాకుండా చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, పాలేరు నియోజకవర్గం ప్రజలకు ఎంతో మేలు చేకూర్చే విద్యా వ్యవస్థలో ప్రపంచానికి పోటీ పడే విధంగా మన విద్యార్థులను తయారు చేసుకునేందుకు అవసరమైన ప్రణాళికలు, మౌళిక వసతులు ఏర్పాటు చేసుకోవాలని , భవిష్యత్తులో ఉత్తమమైన చదువు అందించే ఉద్దేశంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ లను ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు విద్యను అందించేందుకు సమీకృత విద్యా సంస్థలను ఏర్పాటు చేసే సంకల్పానికి అధికారులు సమన్వయంతో పని చేసి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.ఖమ్మం జిల్లా పరిధిలో ఐదు యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు మంజూరు అయి నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలిపారు. సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలలు విద్యలో సమూలమైన విప్లవాత్మకమైన మార్పులు తీసుకు వస్తాయని, పేద పిల్లల బంగారు భవిష్యత్తుకు నాణ్యమైన నిర్మాణ పనులతో పూర్తి చేసి సకాలంలో అందించేలాగ అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నాటికి పనులు పూర్తి చేసి పిల్లలకు అందుబాటులో తీసుకురావాలని, నిర్ణీత షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలని, పనుల పురోగతి వివరాలను ఎప్పటి కప్పుడు నివేదికలు అందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ ఇఇ బుగ్గయ్య, ఖమ్మం రూరల్ మండల తహసీల్దారు యం. వినయేందర్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ శాఖ ఆధ్వర్యంలోని షటిల్ బ్యాడ్మింటన్ కోర్ట్ ప్రారంభించిన పోలీసు కమిషనర్



అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:



స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను సద్వినియోగం చేసుకోవడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. ఖమ్మం పోలీస్ సంక్షేమ కార్యక్రమంలో భాగంగా సిటీ అర్మడ్ పోలీస్ హెడ్ క్వాటర్స్ ఆవరణలోని ఇటీవల ప్రారంభమైన స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో అత్యాధునిక హంగులతో నూతనంగా నిర్మితమైన షటిల్ బ్యాడ్మింటన్ కోర్ట్ ను బుధవారం పోలీస్ కమిషనర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ...పోలీస్ కుటుంబాల కోసం ఆధునిక సౌకర్యాలు, శిక్షణ, కోచింగ్ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మానసిక ఉల్లాసంతో పాటు క్రీడల్లో రాణించాలని అన్నారు. అదేవిదంగా శారీరక దారుఢ్యం కోసం షటిల్ బ్యాడ్మింటన్ కోర్టును పోలీసు సిబ్బందికి అందుబాటులోకి తెచ్చినట్లు పేర్కొన్నారు. పోలీస్ సిబ్బంది, కుటుంబ సభ్యుల ఆరోగ్యం కోసం ఇటువంటి సౌకర్యాలను కల్పించడంపై ప్రత్యేక దృష్టి పెట్టామని అన్నారు. స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణంలో అహర్నిశలు కష్టపడి పనిచేసిన పోలీస్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందిస్తూ ప్రశంస పత్రాలు అందజేశారు.కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు (ఏఆర్) కుమారస్వామి, విజయబాబు, ఏఆర్ ఏసిపి లు సుశీల్ సింగ్, నర్సయ్య, ఎస్బి ఏసిపి మహేష్, సిసిఎస్ ఏసీపీ సర్వర్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కామరాజు, శ్రీశైలం,సాంబశివరావు సురేష్, నాగుల్ మీరా, ఇన్స్పెక్టర్లు రాజిరెడ్డి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 8 ని ప్రతిజ్ఞ దినంగా పాటించాలని నిరసన ప్రదర్శన నిర్వహించిన ఐఎఫ్టియు - కొక్కు సారంగపాణి.

అక్షర కలం / ఇల్లందు.

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోళ్లను రద్దు చేసే వరకు పోరాటం కొనసాగిస్తామని ఏప్రిల్ 8న ప్రతిజ్ఞ దినంగా పాటించాలని కోరుతూ ఐఎఫ్టియు ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఐ ఎఫ్ టి యు అధ్యక్షులు కొక్కు సారంగపాణి, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం డి రాసుద్దీన్ మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లు రద్దుచేసే వరకు పోరాటం కొనసాగిస్తామని భగత్ సింగ్,బట్కేశ్వర్ దత్ ల స్ఫూర్తితో పోరాడుదామని, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లు రద్దుచేసే వరకు పోరాటం కొనసాగిస్తామని ఏప్రిల్ 8న ప్రతిజ్ఞ దినంగా పాటించాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఐఎఫ్టి యు)జాతీయ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం ఇల్లెందు బుగ్గవాగు సమీపంలోని భగత్ సింగ్ సెంటర్లో ఐఎఫ్టియు ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు




ధరించి, నల్ల జెండాలతో నిరసన తెలిపి కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ జీవో కాపీలను దగ్ధం చేయడం జరిగిందన్నారు. 1929 ఏప్రిల్ 8న బ్రిటిష్ పార్లమెంటులో షహిద్ భగత్ సింగ్,బట్కేశ్వర్ దత్తులు పొగబాంబులు వేశారని,బ్రిటిష్ సామ్రాజ్యవాదులు దేశంలో కార్మిక పోరాటాలను, ప్రజాపోరాటాలను అణిచివేసేందుకు నిర్బంధ చట్టాలను ప్రవేశపెట్టిన సందర్భంగా బాంబులను విసిరి బ్రిటిష్ వారిని గడగడలాడించారని అన్నారు.నేడు దేశంలో నరేంద్ర మోడీ సర్కార్ పిడికెడు మంది కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల కోసం,పెట్టుబడిదారుల సంపద పెంపు కోసం 50కోట్లమంది కార్మికుల రక్త మాంసాలను దోచి పెట్టేందుకు 29కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకొచ్చారని విమర్శించారు.కామ్రేడ్స్ షహీద్ భగత్ సింగ్, బట్కేశ్వర్ దత్తుల స్ఫూర్తితో కార్మికవర్గం లేబర్ కోడ్ లను రద్దుచేసే వరకు పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు కొప్పుల శ్రీనివాస్,నరాటి వెంకన్న,రామిశెట్టి నరసింహారావు,తొగర సామెల్,పల్లి సుధాకర్,బి.లాలు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఉత్తమ సేవా పురస్కారం పొందిన పిల్లల వైద్య నిపుణుడికి టిఎస్ యుటిఎఫ్.అభినందన

అక్షర కలం / భద్రాచలం

సేవాభావం, నిబద్ధత, వైద్య నైపుణ్యం---ఈ మూడు విలువలను ఆచరణలో నిలబెట్టిన భద్రాచలానికి చెందిన ప్రముఖ పిల్లల వైద్య నిపుణుడు టీఎస్ యుటిఎఫ్ రిటైర్డ్ సీనియర్ నాయకులుపి.లక్ష్మీనారాయణ, అల్లుడు డాక్టర్ క్రాప.విజయ్, కిరాష్ట్ర ప్రభుత్వం చేత విశిష్ట గౌరవాన్ని అందుకున్నారు. చిన్నారుల ఆరోగ్య సంరక్షణలో ఆయన చేసిన కృషికి గుర్తింపుగా ప్రభుత్వం ఆయనను



ఉత్తమ సేవా పురస్కారంతో సత్కరించడం జరిగింది.తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక లో భాగంగా, ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా,ఏప్రిల్ఏడుననిర్వహించిన ఘన కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహచేతులమీదు గాఈపురస్కారంఅందజేయబ డింది.చిన్నారులఆరోగ్యానికిఅంకితభావంతోపనిచేస్తూ,అ నేకకుటుంబాలకుఆయనఆశాకిరణంగానిలిచారు.గ్రామీణప్రాంతాలనుండివచ్చేప్రజలకునాణ్యమైన వైద్యసేవలుఅందించాలనే తపనతో ముందుకు సాగుతున్న ఆయన, ఆర్థికంగా బలహీన వర్గాలకు అందుబాటులో ఉండే విధంగా సేవలు అందించడం ద్వారాప్రత్యేకగుర్తింపునుసంపాదించారు.ఈ సందర్భంగా టిఎస్ యు టి ఎఫ్.నాయకత్వం డాక్టర్ విజయ్‌ను అభినందిస్తూ శాలువా కప్పి,పుష్పగుచ్ఛంతో ఘనంగా సత్కరించింది.వారి సేవలు సమాజానికి ఆదర్శప్రాయమని కొనియాడింది.టిఎస్ యు టి ఎఫ్. జిల్లా కార్యదర్శి విజయ్ కుమార్, . ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి విజయ్ కుమార్, భద్రాచలం ప్రాంతీయ కార్యాలయం కన్వీనర్ టీవీఎస్.ప్రసాద్,భద్రాచల మండల అధ్యక్షులు కొమరం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పి ఎస్ వి. ప్రసాద్ బాబు,ట్రెజరర్ ఆశలత,ఎఫ్ టడబ్ల్యు ఎఫ్ కన్వీనర్ సైదులు,సీనియర్ నాయకులు రాజా శ్రీనివాస్ , మండల బాధ్యులు జి.వెంకటేశ్వర్లు, తులసీరామ్, తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955